




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 242 | కర్నూలు | గురువారం అక్టోబర్02 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00


Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చాం

**ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం**
**ప్రతి నెలా ఓ గ్రామంలో పెన్షన్ల పంపిణీతో పర్యవేక్షణ**
**సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం**
**దత్తి గ్రామంలో పెన్షన్ల పంపిణీ సభలో సిఎం చంద్రబాబు**




విజయనగరం,అక్టోబర్1(శ్రీచక్ర) : ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదని, ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని ఎపి సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు. బుధవారం విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదికలో గ్రామస్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. మానవత్వంతో ఆలోచించి పింఛన్ అందిస్తున్నామన్నారు. ప్రతి నెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నానన్నారు. అందులో భాగంగా ఈ రోజు దత్తి గ్రామానికి వచ్చానన్నారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయని, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కేవలం రూ.500 మాత్రమే పింఛను ఇస్తున్నారని తెలిపారు. వందలో 13 మందికి పింఛను ఇస్తున్నామన్నారు. అందులో 59 శాతం మహిళలకే అందిస్తున్నామన్నారు. ఒక్క పింఛన్‌తో మాత్రమే సరిపెట్టలేదు అనీ, సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం అని, అన్ని పథకాలు అమలు చేశామని అన్నారు. ఆడబిడ్డలు కష్టపడకూడదని ?ఆనాడు దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఈనాడు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చునని, పథకం ప్రారంభించిన 45 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు అని చెప్పారు. డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చింది టిడిపి ప్రభుత్వం అని చెప్పారు. డ్వాక్రా రుణాలు తీసుకున్న ఆడ బిడ్డలు తిరిగి కడుతున్నారని, పెద్ద పెద్ద వాళ్లు తీసుకున్న రుణాలు కట్టలేదు గానీ.. ఆడబిడ్డలు మాత్రం తిరిగి చెల్లిస్తున్నారు అని చంద్రబాబు వివరించారు. ఆదాయాన్ని పెంచడం కోసం కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు ఆదాయం పెరగాలి అని చెప్పారు. ఒకప్పుడు రైతును పట్టించుకునే విజయనగరం జిల్లా పేదరికంలో ఉందని, తగినంత సాగునీరు లేదు? కానీ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని అన్నారు. ఇప్పటికే రైతు భరోసా తో ఒక్కో రైతుకు రూ.6 వేలు వేశామన్నారు. ఇంకా రూ.14 వేలు వేస్తామని ప్రకటించారు.



**విజయ దశమి సందర్భంగా గురువారం, శుక్రవారం రెండు రోజులు మా కార్యాలయానికి శెలవు మళ్లీ శనివారం పునర్దశనం**

## 3న ఎపి కేబినేట్ భేటీ

**మోడీ పర్యటన, అమరావతిపైచర్చ**



అమరావతి,అక్టోబర్1(శ్రీచక్ర) ఏపీ కేబినెట్అక్టోబర్ 3వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమవ్వనుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఏపీ పర్యటన, జీఎస్టీ సహా పలు కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించనుంది. ఈ నెల 16వ తేదీన ప్రధాని మోదీ ఏపీ పర్యటనకు వస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారు. అనంతరం జీఎస్టీపై కర్నూలులో అవగాహన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా కార్యక్రమాలకు సంబంధించి మంత్రివర్గంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఏపీలో నిర్వహించ నున్న జీఎస్టీ కార్యక్రమాలకు సంబంధించి కేబినెట్ సమావేశంలో మంత్రులకు దిశానిర్దేశం చేయనున్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పలు సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి కేబినెట్ చర్చించనుంది. కొత్త జిల్లాల ఏర్పాటుపై కూడా ఈ సమావేశంలో చర్చిస్తారని సమాచారం. ఇటీవల పలువురు ఎమ్మెల్యేల వ్యాఖ్యలు దుమారం రేపిన నేపథ్యంలో వాటిపై, అలాగే సోషల్ మీడియా ప్రచారంపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేసే అవకాశం ఉందని సమాచారం.

## గూగుల్ డేటా సెంటర్‌ను అడ్డుకునే యత్నం

**భూ కేసులపై సిఎం చంద్రబాబు ఆరా**




విశాఖపట్నం,అక్టోబర్1(శ్రీచక్ర) : గూగుల్ డేటా సెంటర్ కోసం భూ సేకరణలో రైతులకు తెలీకుండా కోర్టులో తప్పుడు కేసులు ఫైల్ చేసిన ఉదంతంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం విశాఖ ఎయిర్ పోర్టులో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సీఎంకు స్వాగతం పలికిన అనంతరం డేటా సెంటర్ భూసేకరణ ప్రగతిని.. ఆ ప్రాంత రైతుల అభిప్రాయాలను సీఎంకు వివరించారు. ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టుకు ఆటంకాలు సృష్టించే ఆలోచనతో వైకాపా పెద్దల తరఫున పని చేస్తున్న బినామీ విషయంలో గట్టి చర్యలకు సీఎం ఆదేశించారు. రైతులకు తెలీకుండా వారి పేర్లతో కోర్టులో కేసు వేయడం.. ఆ పేర్లలో మృతి చెందిన రైతు పేరు ఉండడం పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. భూములిచ్చిన రైతులకు ఉద్యోగావకాశాలు, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్, ఇళ్ల నిర్మాణానికి 3 సెంట్ల స్థలం గురించి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సీఎం దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. భూసేకరణ ప్రాంతాల్లో ఒకసారి పరిహారం ప్రకటించిన తర్వాత దాన్ని పెంచడమనేది ఎక్కడా లేదని.. కేవలం ఇక్కడి రైతుల అభ్యర్థన దృష్టిలో ఉంచుకుని ధర పెంచామనే విషయాన్ని గ్రహించాలని సీఎం పేర్కొన్నారు. త్వరితగతిన భూ సేకరణ పూర్తి చేయాలని సూచించారు.

## మళ్లీ భారీ వర్షాలు..

విశాఖపట్నం, అక్టోబర్ 01(శ్రీచక్ర) : పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడిందని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఇవాళ (బుధవారం) వెల్లడించారు. ఇది ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని చెప్పారు. ఇది ప్రస్తుతానికి విశాఖపట్నానికి 400 కిలోమీటర్లు, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కి 420 కిలోమీటర్లు, పారాదీప్‌కి 500 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైందని స్పష్టం చేశారు. శుక్రవారం తెల్లవారుజామున అంటే.. అక్టోబర్ 3వ తేదీన ఇది గోపాల్‌పూర్- పారాదీప్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వివరించారు. దీని ప్రభావంతో గురువారం ఉత్తరాంధ్రలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. అలాగే దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. రాయలసీమలో సైతం విస్తారంగా వర్షాలు పడతాయని వివరించారు. తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. సముద్రంలో వేటకు వెళ్లొద్దంటూ ఈ సందర్భంగా మత్స్యకారులను హెచ్చరించారు. అలాగే కోస్తాలో బుధవారం నాడు విశాఖ, విజయనగరం, అనకాపల్లి, తూర్పుగోదావరి, కోనసీమ, వెస్ట్ గోదావరి, కాకినాడ తదితర జిల్లాల్లో ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.




## చోరబాటుదారులతో దేశానికి ముప్పు:ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, అక్టోబర్ 01(శ్రీచక్ర) : భిన్నత్వంతో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చోరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో భారతీయ జనతా పార్టీకి అనుబంధ సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ. 100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహి బావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా కూడ.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంద సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండని పేర్కొన్నారు. ఈ సంఘ్ వ్యవస్థాపకలు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇక స్వాతంత్ర్యం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటిని సైతం తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమోగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఆర్బీఐ కీలక ప్రకటన..

**వడ్డీరేట్లు మరోసారి యథాతథం**

పండగ వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో వడ్డీరేట్లను మరోసారి యథాతథంగా ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న 5.5 శాతం రెపోరేటు కొనసాగుతుందని ప్రకటించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు రిజర్వుబ్యాంక్ మూడు విడతలుగా వడ్డీరేట్లను తగ్గించిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25 శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్బీఐ.. జూన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. మూడు వరుస సమీక్షల్లో కలిపి ఒక్క శాతం లేదా 100 బేసిస్ పాయింట్లను తగ్గించింది. ఇప్పుడు మరోసారి యథాతథంగా ఉంచింది. కాగా, తర్వాత జరిగే అంటే డిసెంబర్ సమీక్షలో మాత్రం రెపోరేటు పావు శాతం తగ్గి 5.25 శాతానికి దించవచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నారు. మరోవైపు చిన్న మొత్తాలపై వడ్డీరేటును మరోసారి యథాతథంగా ఉంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. అక్టోబర్ 1 నుంచి మూడు నెలల పాటు ప్రస్తుతం ఉన్న వడ్డీరేట్లు కొనసాగనున్నాయని తెలిపింది. దీంతో చిన్న మొత్తాలపై వడ్డీరేట్లను ముట్టుకోకపోవడం ఇది ఏడోసారి కావడం విశేషం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం




మూడో త్రైమాసికం (అక్టోబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు) చిన్న మొత్తాలపై వడ్డీరేట్లలో ఎలాంటి మార్పులు చేయడం లేదని ఆర్థిక మంత్రిత్వశాఖ తన నోటిఫికేషన్‌లో వెల్లడించింది. దీంతో సుకన్య సమృద్ధి పథకం కింద వడ్డీరేటు 8.2 శాతంగాను, అలాగే పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్(పీపీఎఫ్)పై 7.1 శాతం, పోస్టాఫీస్ పొదుపు డిపాజిట్ స్కీంపై 4 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది.

# సంపాదకీయం

## ఐక్యరాజ్యసమితి పెద్దరికం ఏమైంది

ప్రపంచంలో అశాంతి పడగవిప్పి బుసలు కొడుతున్నది. గాజాలో రక్తపాతమైనా,– ఇజ్రాయి ల్–హమాస్‌ల పోరాటమైనా, ఇరాన్‌పై అమెరికా, –ఇజ్రాయిల్ దాడులైనా, భారత్‌లోని పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు సాగించిన నరమేధమైనా, రష్యా–, ఉక్రెయిన్ దేశాల మధ్య సంవత్సరాల తరబడి కొనసాగుతున్న భీకర యుద్ధం ఇలా ఏదీ తీసుకున్నా ప్రపంచంలో అశాంతి పవనాలు వీచేలా చేస్తున్నాయి. అమెరికా అ ధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన లక్ష్య సాధన కోసం ప్రపంచ దేశాలపై అధిక సుంకాలు విధించి ట్రేడ్ వార్‌కు తెర తీశారు. నేపాల్ వంటి దేశాలు ప్రజాగ్రహజ్వాలల్లో చిక్కుకున్నాయి. గతంలో శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో ప్రజల తిరుగుబాటుతో ప్రభుత్వాలే పతనమయ్యాయి. ఈ దెబ్బకు ప్రపంచంలో పలు దేశాలు ఆర్థికంగా చితికిపోయాయి. ఒక వైపు యుద్ధాలతో.. మ రో వైపు అగ్రరాజ్యాల ఆధిపత్య ధోరణులతో ప్రపంచ శాంతికి తీవ్ర విఘాతం కలు గుతున్నది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపుల పర్వం.. భారత్‌కు చైనాను దగ్గరయ్యేలా చేసింది. మూడు బలమైన దేశాలైన భారత్, రష్యా, చైనాలు ఏకమైతే అమెరికాకు దీర్ఘకాలంలో ఎదురయ్యే సమస్యల గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. బ్రిక్స్ దేశాల బలోపేతం ఏక ధృవ ప్రపంచ విచ్ఛిన్నానికి మార్గం సుగమం చేస్తుంది. ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌ల వల్ల ప్రపంచ వాణిజ్య రంగం అతలాకుతలం కావడమే కాకుండా ట్రేడ్ వార్ వల్ల వివిధ దేశాల మధ్య సం బంధాలు దెబ్బతింటున్నాయి. ఇటీవల ఖతార్‌పై ఇజ్రాయిల్ ఆకస్మికంగా వైమానిక దాడులు జరపడం ఆశ్చర్యం కలి గించింది. దీంతో వర్తమాన ప్రపంచం అశాంతికి నిలయంలా మారిపోయింది. ఈ పరిస్థితులను ఇలాగే వదిలేస్తే మూడో ప్రపంచ యుద్ధాన్ని ఏరికోరి ఆ హ్వానించడమే అవుతుంది. శాంతి భద్రతలు కరువైతే యుద్ధోన్మాదం విలయతాం డవం చేయక తప్పదు. ఎక్కడైతే శాంతి సుస్థిరతలకు భంగం వాటిల్లుతుందో, అక్క డ అభివృద్ధి కుంటుపడుతుంది. ఇప్పటి వరకు జరిగిన యుద్ధాలు, పలుదేశాల మధ్య సంఘర్షణలు ఈ విషయాన్ని స్ప ష్టంగా తెలియజేసున్నాయి. ప్రపంచంలోని ఇప్పటికీ చాలా దేశాల్లో ప్రజలు జీవించడానికి కనీస మౌలిక సదుపాయాలు లేవు. ఆకలి, దరిద్రం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, అవినీతి వంటి పలు అంశాలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. మూలిగే నక్కపై తాటి పండు పడిన చందంగా సామ్రాజ్య విస్తరణ కోసం వివిధ దేశాల మధ్య జరిగే యు ద్ధాల వలన ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇక భా రతదేశం కూడా అనేక దండయాత్రలకు గురైంది. స్వాతంత్ర్యానంతరం కూడా చై నా, పాకిస్తాన్ దేశాలతో భారతదేశం అనేక ఇబ్బందులకు గురికావడం చూస్తునే ఉన్నాం. భారతదేశం ప్ర పంచంలో అత్యధిక జనాభా గల ప్రజాస్వామ్య దేశం. అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన బాధ్యతాయుతమైన దేశం. ప్రపంచ దేశాలతో వి స్తృ తమైన వాణిజ్య సంబంధాలు కలిగి, 4.19 ట్రిలియన్ డాలర్లతో నాల్గవ బలమైన ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్‌కు ఇతర దేశాల సమస్యలను పరిష్కరించగల నేర్పు, ఓర్పు ఉన్నాయి. అం దుకే రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధాన్ని నిలువరించడానికి భారత్ మధ్యవర్తిత్వం వహించాలని కొన్ని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. రష్యా చమురును కొనుగోలు చేసే దేశాల్లో భారత్ ముందు వరుసలో ఉంది. అందువల్లే రష్యా–, ఉక్రెయిన్ల మధ్య యుద్ధ విరమణకు మన దేశం పూర్తి స్థాయిలో చొరవ తీసుకునే అవకాశం ఉండడం లేదు. రష్యా వద్ద భారత్ చమురు కొనుగోలు చేయడమే ఉ క్రెయిన్–, రష్యాల మధ్య యుద్ధ విరమణ జరగకపోవడానికి కారణమని ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు అర్థ రహితం. నోబెల్ శాంతి బహుమతి కోసం ఆరాటపడుతున్న రష్యా–, ఉక్రెయిన్ యుద్ధం విషయంలో మాత్రం ఏం చేయలేకపోతున్నారు. అయితే ఈ ఏడాది చి వర్లో లేదా వచ్చే ఏడాది ప్రథమార్థంలో ర ష్యా, ఉ క్రెయిన్ యుద్ధానికి చరమగీతం పా డే అవకాశముంది. ఇదే గనుక జరిగితే ప్ర పంచం ఒక గండం నుంచి బయటపడిన ట్లే. ఇక భారత్ భవిష్యత్తులో ప్రపంచంలో శాంతి స్థాపన విషయంలో కీలక భూమిక పోషించే అవకాశముంది. పాలస్తీనా విషయంలో భారత్ తన విదేశాంగ విధానం మార్చుకుని ఇజ్రాయిల్‌కు మద్దతు పలకడాన్ని పలు రాజకీయ పక్షాలు ఇప్పటి వ రకు విమర్శించాయి. అయితే గాజాపై ఇ జ్రాయిల్ జరుపుతున్న దాడులకు వ్యతిరేకంగా, పాలస్తీనాకు మద్దతుగా ఇటీవల ఐ క్యరాజ్య సమితిలో భారత్ ఓటు వేయడం గమనార్హం. భారత్ శాంతి కాముక దేశమ ని ఈ పరిణామం నిరూపించింది. ప్ర పంచ వ్యాప్తంగా భారత్‌కు పెరుగుతున్న ఆ దరణ దృష్ట్యా.. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు వీటో హక్కు దక్కాల్సిన అవసరముంది. ఐక్యరాజ్య సమితి ఆ విర్భావ సమయంలో 51 దేశాలకు సభ్యత్వముంటే ఇప్పుడా సంఖ్య 193కు పె రిగింది. భద్రతా మండలిలో 15 సభ్య దేశాలుంటే.. వీటిలో అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్‌లు శాశ్వత సభ్య దేశాలుగా అధికారం చెలాయిస్తుండడంతో ఐక్యరాజ్యసమితి ప్రేక్షక పాత్రలా మారిపోయింది. ప్రపంచంలో శాంతి స్థాపనే ధ్యేయంగా ఉ న్నత ఆశయాలతో ఏర్పడిన ఐరాస సంస్థ ఇలా నిస్తేజంగా మారడం ఘోరవైఫల్యం కింద లెక్కకట్టొచ్చు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన హసీనా ప్ర భుత్వాన్ని కూల్చినప్పుడు ప్రపంచ దేశాల ను శాసిస్తున్న పెద్దరికం ఎక్కడికి పోయింది? గాజా విషయంలో ఐక్యరాజ్యసమితి పాత్ర ఎంత? దశాబ్దాల తరబడి భా రత్ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంతో యుద్ధం చేస్తున్నా మౌనంగా ఉండడంపై ఐరాస సమాధానం చెప్పాల్సిందే. ప్రస్తుత ప్రపంచ పోకడలు అత్యంత ప్రమాదకరంగా తయారయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ సమస్యల పరిష్కారం విషయంలో భారత్‌కు తగిన ప్రాధాన్యత ఇ వ్వాల్సిన అవసరం ఎంతైనా ఉ ందన్న వి షయం తెలుసుకోవాలి.

# అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎంపీ టీజీ వెంకటేష్





కర్నూలు, అక్టోబర్ 01 (శ్రీచక్ర): అమరజీవి పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష సందర్భంగా ఏర్పడిన ఆంధ్ర రాష్ట్ర అవత రణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నగరంలోని మద్దూర్ నగర్ లో ఉన్న పింగళి సూరన్న తెలుగు తోటలో అవోపా చీఫ్ కన్వీనర్ మలిపెద్ది నాగేశ్వరరావు సౌజన్యంతో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త టీజీ శివరాజ్, డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, తెలుగు భాష వికాస ఉద్యమం అధ్యక్షుడు జే ఎస్ ఆర్ కే శర్మ ,ప్రముఖులు చంద్రశేఖర కల్కురా,ఆవోపా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, శ్రీమతి దండ బోయిన పార్వతి అర్జ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడు తూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆశువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకుంటారని చెప్పారు. అమరజీవి పొట్టి శ్రీరాములు కేవలం ఆర్యవైశ్య సామాజిక వర్గానికి మాత్రమే సేవ చేయలేదని ,తెలుగు రాష్ట్రానికి ,తెలుగు జాతికి దేశానికి సేవ అందించాలని చెప్పారు. అలాంటి మహనీయులను ఒక సామాజిక వర్గానికి పరిమితం చేయకుండా ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం అన్నారు . దేశం కోసం సేవ చేసిన వారిని అన్ని సామాజిక వర్గాలు వారు గౌరవించవలసిన అవసరం ఉందని చెప్పారు. తాము కర్నూల్ నగరంలో కేవలం ఆర్యవైశ్య సామాజిక వర్గానికి ఏ కాకుండా అన్ని సామాజిక వర్గాలకు సేవలు చేస్తున్నామని వివరించారు. కర్నూల్ నగరంలో 40 సంవత్సరాల ల కిందటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు అలాగే జగ్జీవన్ రావ్, మహాత్మా గాంధీ, ఇలా ఎంతోమంది దేశ నాయకుల విగ్రహాలను కుల మతాలకు అతీతంగా ఏర్పాటు చేశామని వివరించారు. నగరంలోని కొండారెడ్డి బురుజు వద్ద లైటింగ్కు అభివృద్ధి పనులకు తాను పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా ఉన్న సమయంలో కోటి రూపాయల నిధులను మంజూరు చేసిన విషయాన్ని తెలియజేశారు .కర్నూలు నగరంలో కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్మారకార్థం కిసాన్ ఘాటును అభివృద్ధి చేశానని తెలిపారు. రాయలసీమ హక్కుల ఐక్యవేదిక ద్వారా రాయలసీమ హక్కుల కోసం పోరాటంతో పాటు రాయలసీమ యూనివర్సిటీ ఏర్పాటుకు, ఉర్దూ యూనివర్సిటీ, ఇంటర్మీడియట్ కళాశాల ఏర్పాటుకు కృషి చేశామని చెప్పారు. అన్ని సామాజిక వర్గాలకు సంబంధించి కమ్యూనిటీ హాల్ ల నిర్మాణం చేపట్టామని తెలియజేశారు. తాను ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో జిల్లాలో ఎత్తిపోతల పథకాల కింద పదివేల ఎకరాలు సాగులో ఉన్న వాటిని లక్ష ఎకరాలకు పెంచామని వివరించారు. గుండ్రేవుల ప్రాజెక్టు సర్వే కోసం తాను మంత్రిగా ఉన్న సమయంలో రాజీనామాకు సైతం సిద్ధపడినట్లు వివరించారు .తెలంగాణ ఉద్యమం నేపథ్యంలో రాయలసీమ హక్కుల కోసం రాయలసీమ హక్కుల ఐక్యవేదికని ఏర్పాటు చేసి ఈ ప్రాంత హక్కుల కోసం ఎంతో పోరాటం చేశామని అని చెప్పారు. ఒకానొక దశలో తెలంగాణ ఇచ్చే ప్రక్రియను సమైక్యాంధ్రగా మార్చిన ఘనత తన దేనని వివరించారు. తెలంగాణ విభజన ప్రక్రియను అడ్డుకునేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేశానని తెలిపారు. అయితే తెలంగాణ ఉద్యమంతో పోలిస్తే తమ ఉద్యమంలో ఈ ప్రాంత నాయకులు కలిసి రాకపోవడం వల్ల తెలంగాణ విభజనను అడ్డుకోలేకపోయామని వివరించారు. అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సంపూర్ణ సహకారం అందించిన ఎం నాగేశ్వరరావు దంపతులను రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.

## ఎమ్మిగనూరు రూరల్ సిఐ గా బాధ్యతలు చేపట్టిన ఎస్. చిరంజీవి,



ఎమ్మిగనూర్,అక్టోబర్, 1 (శ్రీ చక్ర ):- ఎమ్మిగనూర్ పట్టణంలోని ఎమ్మిగనూరు రూరల్ సిఐ కార్యాలయంలో సీఐగా ఎస్.చిరంజీవి బాధ్యతలు చేపట్టారు. ఎమ్మిగనూరు గ్రామీణ సిఐ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎమ్మెల్యే బివి. జై నాగేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్రెడ్డి రూరల్ సీఐ ఎస్.చిరంజీవి గారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళా విఆర్ఎ లకు చీరలు పంపిణి



కోట అక్టోబర్ 1 (శ్రీ చక్ర) : కోట మండలం స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో బుధవారం దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గ భవాని చిత్రపటానికి పూల మాలలు వేసి తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం తాహసిల్దార్ కటారి జయ జయ రావు చేతుల మీదగా వీఆర్ఏలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ కే.జే జే రావు మాట్లాడుతూ హిందువుల పవిత్రమైన ఉత్సవాల్లో దసరా ఒకటని అందులోభాగంగా విజయదశమి పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలుచేసి తమ భక్తిని చాటుకొని కోట మండల ప్రజలు సంతోషాలతో ఉండాలన్నారు.

## డిజిటల్ బుక్ ప్రారంభిస్తున్న పలగాటి సంపత్ కుమార్ రెడ్డి



కోట అక్టోబర్ 1 (శ్రీ చక్ర): కోట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి బుధవారం విద్యానగర్ లోని నేదురమల్లి కళాభవన్ లో డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దౌర్జన్యాలు అధికమయ్యాయని,ప్రశ్నించిన వాడిపై కేసుల నమోదు చేసి జైలు పాలు చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ రావు ఆదేశానుసారం కోట మండలంలో డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. మండలంలో కూటమి నాయకులు అరాచకాలను క్యూఆర్ కోడ్ ఓపెన్ చేసి వారి సమస్యలను పొందుపరచాలన్నారు. పొందుపరిచిన సమస్యలను వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాదర్తి రాధాకృష్ణారెడ్డి, వేమారెడ్డి షనీల్ రెడ్డి, చంద్రారెడ్డి,పల్లె మల్లు విజయ సారధి రెడ్డి, సుధా రెడ్డి, తూపిలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పించాలని నిరుద్యోగులు ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేత



కోట అక్టోబర్ 1 (శ్రీ చక్ర): నిరుద్యోగులైన మాకు ఉపాధి కల్పించాలని బుధవారం గూడూరు లోని ఎమ్మెల్యే పాశం సునీల్ఎ కుమార్ నివాసంలో కోట దళితవాడకు చెందిన నిరుద్యోగ యువత ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు. అనంతరం కోట మండలం కోట దళితవాడకు చెందిన నిరుద్యోగ యువత గూడూరు ఎమ్మెల్యే కు పలు విషయాలును తెలిపారు. కోట ఆర్టీసీ ప్రాంతంలో గల దుకాణాలు గత 30 సంవత్సరాల నుండి పంచాయితీ వేలం పాట లేకుండా నామమాత్రపు అద్దెతో కొంతమంది వారి సొంత ఆస్తి లాగా వ్యవహరిస్తూ దుకాణాలను వారి ఆధీనంలో ఉ ంచుకోని, గ్రామపంచాయతీ కు గండి కొడుతూన్నారని, ప్రస్తుత దుకాణాదారులు పంచాయితీకి నామమాత్రపు అది చెల్లిస్తూ, మూడో వ్యక్తికి 40 నుండి 50 వేల రూపాయలకు అద్దెకిస్తూ లాభాలు గడిస్తున్నారని, దుకాణాలను బహిరంగ వేలం నిర్వహించి నిరుద్యోగ యువతకు అవకాశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు దుకాణాలలో అవకాశం కల్పించి న్యాయం చేస్తానన్నారు.

## జీఎస్టీ తగ్గింపు పై దుకాణా దారులకు అవగాహన



మంత్రాలయం,అక్టోబర్1,(శ్రీచక్ర:మండలకేంద్రమైన మంత్రాల యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు బుధవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జిఎస్టి తగ్గింపు పై దుకాణాదారులకు ఎంపీడీవో నూర్జహాన్ ,పంచాయతీ సెక్రటరీ ఉపేందర్ రెడ్డి అవగాహన కల్పించి , కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జిఎస్టి విధానంతో అన్ని రకాల వస్తువులపై ధరలు తగ్గాయన్నారు. విదేశీ వస్తువులు వాడకం తగ్గించి , స్వదేశీ వస్తువులను మాత్రమే వాడాలన్నారు. అనంతరం ప్రతి దుకాణానికి వెళ్ళి జీఎస్టీ ప్రయోజనాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అధికారులు మహేదేవ పవన్ , రవి హనుమంతు , తదితరులు ఉన్నారు.

## శ్రీ మఠానికి రూ. లక్ష విరాళం



మంత్రాలయం , అక్టోబర్ 1,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి కర్ణాటక రాష్ట్రం, బాగుల కోట గ్రామానికి చెందిన సింగప్ప భక్తుడు విద్యధానానికి లక్ష రూపాయలు విరాళం ఇచ్చినట్లు మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. భక్తునకు పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించినట్లు మేనేజర్ తెలిపారు.

## శ్రీ మఠంలో స్వర్ణ పల్లకి సేవ



మంత్రాలయం, అక్టోబర్ 1,(శ్రీచక్ర) :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో స్వర్ణ పల్లకి సేవ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో ముందుగా శ్రీ మంచాలమ్మకు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్నికి విశేష పూజలు చేసి హారతి ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మఠం ప్రాకారంలో నిర్వహించిన స్వర్ణ పల్లకి సేవలో భక్తులు పాల్గొన్నారు.

## అశ్వ వాహనంపై దర్శనమిచ్చిన శ్రీ మంచాలమ్మ-అమ్మ వారికి ఆయుధ పూజలు

మంత్రాలయం, అక్టోబర్1, (శ్రీచక్ర) : పవిత్ర ధార్మిక క్షేత్రమైన మంత్రాలయంలో గ్రామ దేవత శ్రీ మంచాలమ్మ బుధవారం అశ్వ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల్లో భాగంగా శరన్నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని తొమ్మిదో రోజు నవరాత్రి ఉత్సవ వేడుకలు పురస్కరించుకుని, శ్రీ మంచాలమ్మకు ఆయుధాలతో అలంకరించి, అమ్మ వారిని అశ్వ వాహనంపై అధిష్టించారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని, శ్రీ మూల రామ దేవతల పూజల్లో పాల్గొన్నారు.



# పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఆయుధ పూజ

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్**





కర్నూలు, అక్టోబర్ 01. (శ్రీచక్ర): జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు , సిబ్బందికి కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ లు బుధవారం విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్బంగా ప్రతీ ఏటా ఆనవాయితీ గా చేపట్టే ఆయుధ పూజ ను జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో జిల్లా ఎస్పీ దంపతులు నిర్వహించారు. పోలీసు ఆయుధాగారంలో పోలీసులు వినియోగించే ప్రతీ ఆయుధాన్ని అలంకరించారు. దుర్గాదేవి చిత్రపటానికి, జమ్మిచెట్టుకు, పోలీసు వాహనాలకు పూజలు చేశారు. విజయాలకు చిహ్నమైన ఈ విజయదశమి అందరికి విజయం చేకూర్చాలని , సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను జరుపుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ లు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ , కర్నూల్ డిఎస్పీ జె. బాబు ప్రసాద్, సిఐలు,ఆర్ఐలు,ఆర్ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో పకడ్బంది ఏర్పాట్లు చేయాలి:జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి





కర్నూలు, అక్టోబర్ 01: (శ్రీచక్ర): ఈ నెల 16 వ తేదీన ప్రధానమంత్రి జిల్లాలోపర్యటించనున్నట్లు ప్రాథమికంగా సమాచారం అందిన నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రధానమంత్రి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి పర్యటనకు సంబంధించి ఇంకా అధికారికంగా షెడ్యూల్ విడుదల కాలేదన్నారు..కానీ ప్రాథమికంగా సమాచారం అందిన నేపథ్యంలో ఇప్పటినుంచే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. నగరంలో 4 వేల మందితో సమావేశం, రోడ్ షో నిర్వహించే అవకాశం ఉన్నందున వేదిక, వాహనాల పార్కింగ్, హెలిపాడ్ ఏర్పాట్లపై ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బి ఎస్ ఈ తదితరులతో చర్చించారు.. నగరంలో సుందరీకరణ, పారిశుధ్యం, రోడ్ల మరమ్మతులు చేయాలని మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ ను ఆదేశించారు. హెలిపాడ్ ల నిర్మాణంపై ఆర్ అండ్ బి ఎస్ ఈ తో చర్చించారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు రోడ్ షో నిర్వహణ, పార్కింగ్ అంశాలపై సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్వో వెంకట నారాయణమ్మ, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, స్పెషల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్,ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, డీఎస్పీ బాబూ ప్రసాద్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# బన్ని ఉత్సవం ను సంప్రదాయ సంబరంగా జరుపుకోవాలి

**700 మంది పోలీసులతో బన్ని ఉత్సవంకు పటిష్ట భద్రత**

**340 రింగుల గల కర్రలు సీజ్**

**200 మంది ట్రబుల్ మాంగర్స్ ను బైండోవర్**

**ఉత్సవం ముసుగులో ఎవరూ కూడా తలలకు గాయాలు చేయకూడదని విజ్ఞప్తి**

**విలేకర్ల సమావేశంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, అక్టోబర్ 01 (శ్రీచక్ర): దసరా పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 2 (గురువారం) వ తేది రాత్రి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరిగే దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవం ను సంప్రదాయ సంబరంగా ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టిందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ గారితో కలిసి 2 జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించామన్నారు. ఒకటి కర్నూలు కలెక్టరేట్ లో , మరొకటి దేవరగట్టులో నిర్వహించామన్నారు. ఉత్సవాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. 110 సిసి కెమెరాలు, 10 డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. సిసి కెమెరాలకు ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. 20 బెడ్ లతో ఒక తాత్కలిక ఆసుపత్రి కూడా ఏర్పాటు చేశామన్నారు. ఉత్సవంలో ఎవరైనా గాయాల పాలైతే వారి కొరకు 104, 108 అంబులెన్స్ వాహనాలు ఏర్పాటు చేశామన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా డిస్పీ, సిఐలు, ఎస్సైలతో 15 రోజుల నుండి వరుసగా 20 నుండి 30 చుట్టు పక్కల గ్రామాల ప్రజలలో అవగాహన కల్పించేందుకు సంబరంలాగా ప్రశాంతంగా జరుపుకోవాలని అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. బన్ని ఉత్సవంలో పరిసర గ్రామాల నుండి 1.5 లక్షల మంది పాల్గొంటారన్నారు. ఉత్సవంలో ఊరేగింపుగా వెళ్ళడానికి దేవుని ముందు నాట్యం, విన్యాసాలు చేసే దానికి రాత్రి వేళ కర్రలతో వెళ్ళడంలో కొందరు వ్యక్తులు కావాలనే మనస్పర్థలు, పాత కక్షలతో కర్రలతో దాడులకు పాల్పడి గాయాలు చేసుకుంటున్నారన్నారు. 200 మంది ట్రబుల్ మాంగర్స్ , నాటుసారా అమ్మే వ్యక్తులను బైండోవర్ చేశామన్నారు. కార్డన్ సెర్చ్ లలో నాటుసారా , 340 రింగుల గల కర్రలు సీజ్ చేశామన్నారు. దేవరగట్టు పరిసర ప్రాంతాలలో 5 చెక్ పోస్టులు , 10 పికెట్లు ఏర్పాటు చేశామన్నారు. చాలా వరకు గాయాలు కాకుండా చూస్తామన్నారు. బన్ని ఉత్సవం సంబరం లాగా ఆచారించాలని దేవరగట్టు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. బన్ని ఉత్సవం కు ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 7 మంది డిఎస్పీలతో పాటు 700 మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఉత్సవంలో చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# జిల్లాలో అక్టోబర్ మాసంలో 2,39,256 మందికి రూ.103.88 కోట్ల పెన్షన్లు పంపిణీ

**లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**





కర్నూలు, అక్టోబర్ 01 (శ్రీచక్ర): ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అక్టోబర్ మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 39 వేల 256 మంది పెన్షన్ లబ్దిదారులకు రూ.103.88 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా స్థానిక భగత్ సింగ్ నగర్ వీధిలో షేక్ మాబి, మౌలా హుస్సేన్, లక్ష్మయ్య, హుస్సేన్ బి, మక్బూల్ లకు వృద్ధాప్య పెన్షన్, ఆశీర్వాదమ్మ, పద్మావతి లకు వితంతువు పెన్షన్, పార్వతి, ఖాజా బి లకు వైకల్య పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి వచ్చి అందిస్తున్నారా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వారు నివాసం ఉంటున్న ప్రదేశంలో వైర్లు కిందికి ఉన్నాయని, వర్షం పడితే డ్రెయిన్లు నిండి కాలువ నీరు రోడ్ మీద ఉండడంతో దోమలు వస్తున్నాయని, కొంతమంది తమకు పెన్షన్ శాంక్షన్ చేయించాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు మంత్రి టీజీ భరత్






కర్నూలు, అక్టోబర్ 01 (శ్రీచక్ర): అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి వర్యులు టీజీ భరత్ జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు..చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా రాష్ట్రం, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబానికి విజయాలు లభించాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, మంత్రి ఆకాంక్షించారు. ×జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరిఅమ్మవారి అనుగ్రహంతో జిల్లా ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగను జిల్లా ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గా మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో,సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలసిద్ధించాలని, జిల్లాసుభిక్షంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# జీఎస్టీ పన్నులు తగ్గాయి..ప్రయోజనం పొందండి


**దుకాణదారులు పాత రేట్లకు అమ్మొద్దు:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**





కర్నూలు, అక్టోబర్ 01 (శ్రీచక్ర): జీఎస్టీ పన్నులు గణనీయంగా తగ్గాయని, ప్రజలు ప్రయోజనం పొందండి అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక భగత్ సింగ్ నగర్ లో జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేసి, జీఎస్టీ పన్నుల తగ్గింపు పై జిల్లా కలెక్టర్ ప్రజలకు అవగాహన కల్పించారు..అనంతరం సి క్యాంప్ రైతు బజార్ లో ప్రజలకు, దుకాణదారులకు జీఎస్టీ పన్నుల తగ్గింపు గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యావసర సరుకులు, ప్యాకేజ్డ్ ఫుడ్స్, ఆరోగ్య సంబంధిత సామాగ్రి, డైరీ & బేకరి ఉత్పత్తులు, స్టేషనరీ, బైక్, కార్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, రైతులకు సంబంధించి ట్రాక్టర్ లు, ఇతర వ్యవసాయ పరికరాలు, తదితర వస్తువులకు గణనీయంగా జీఎస్టీ పన్నులు తగ్గాయని కలెక్టర్ ప్రజలకు కరపత్రాలు అందిస్తూ, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను భగత్ సింగ్ నగర్ లో ఇంటింటికీ పంపిణీ చేసి, జీఎస్టీ పన్నుల తగ్గింపు వల్ల లభించే ప్రయోజనాలను కలెక్టర్ ప్రజలకు వివరించారు.. నిత్యావసర సరుకుల మీద జీఎస్టీ పన్ను తగ్గించడంతో ప్రతి నెల కుటుంబానికి 1000 రూపాయల వరకు ప్రయోజనం కలుగుతుందన్నారు.. షాపింగ్ కి వెళ్లినపుడు షాప్ వారు వేస్తున్న ధరలను గమనించాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. రైతు బజార్ లో దుకాణదారులతో మాట్లాడుతూ, పాత ధరలకు వస్తువులను పాత ఎమ్మార్పీ ధరలకు అమ్మకూడదని స్పష్టం చేశారు. అలా అమ్మితే ప్రజలు నిలదీయాలని కలెక్టర్ సూచించారు. జీఎస్టీ పన్ను తగ్గింపు ప్రయోజనాలను గురించి పూర్తి స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో చెరువులు నింపాలి..భూగర్భ జలాలు పెంపొందించాలి :జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



కర్నూలు , అక్టోబర్ 01 (శ్రీచక్ర): జిల్లా లో ఉన్న చెరువులను నింపాలని, భూగర్భజలాలను పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో చెరువులు నింపడం, భూగర్భ జలాలు పెంపొందించడం అంశాలపై ఇరిగేషన్, భూగర్భ జల శాఖ, డ్వామా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 11 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు మరమ్మత్తులు చేయించి, వాటిని హంద్రీ నీవా నీటితో నింపేలా చర్యలు తీసుకోవాలని ఎస్ ఈ బాలచంద్రారెడ్డిని ఆదేశించారు. ఇందుకు తగిన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే జిల్లాలోని చెక్ డ్యాములను మరమ్మతులు చేసేందుకు ఎస్టిమేషన్ లు తయారు చేసి మూడు రోజుల లోపల పంపాలని డ్వామా పీడీ ని ఆదేశించారు..చెరువులు, చెక్ డ్యాం లు నింపడం ద్వారా భూగర్భ జలాల స్థాయి పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని మద్దికెర,ఆస్పరి తదితర మండలాలలో కొన్ని గ్రామాలు వేసవిలో త్రాగునీటికి ఇబ్బంది ఉండే అవకాశం ఉంటే, ఇప్పటినుండే తగు చర్యలు తీసుకొని తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇతర చెరువుల మరమ్మతులకు కావలసిన నిధుల మంజూరు కోరుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ తెలిపారు. ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి జిల్లాలోని నీటి వనరుల గురించి వివరిస్తూ... జిల్లాలో 57 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల లో 20 ట్యాంకులను వంద శాతం నింపడం జరిగిందని, పంట పొలాలకు నీరు సరఫరా చేస్తూ ఉన్నందున మిగిలిన చెరువులు దాదాపు 75, 50 శాతం తో ఉన్నాయని, ఫిబ్రవరి మాసానికి పూర్తిస్థాయిలో నింపడం జరుగుతుందని వివరించారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి , హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ ఈ పాండురంగయ్య , ఎంఐ ఈఈ వెంకట రాముడు డ్వామా పిడి వెంకటరమణయ్య , గ్రౌండ్ వాటర్ డి డి సన్నన్న ,సిపిఓ భారతి , ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అబ్దుల్ ఖాదర్ , ఇరిగేషన్ డిప్యూటీ ఇంజనీర్లు జిలాని బాషా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## 5 రోజుల సద్గురు సాయినాథ్ మహారాజ్ సమాధి ఆరాధన సేవా కార్యక్రమాలు

### ప్రముఖ జ్యోతిష్యులు శ్రీ రామమూర్తి సిద్ధాంతి



ఇంజరం, అక్టోబర్ 01 (శ్రీచక్ర): శ్రీశ్రీశ్రీ సమరస సన్మార్గ స్థాపితశ్రీ సచ్చిదానంద సమర్ధ సద్గురు సాయినాథ్ మహారాజ్ వారి ఐదు రోజుల సమాధి ఆరాధన సేవా కార్యక్ర మాలు స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీవిశ్వావసు నామ సంవత్సర విజయదశమి ఈ నెల 2 వ తేదీ నుండి గురువారం నుండి చతుర్దశి సోమవారం 6 వ తేదీ వరకు దివ్య సమాధి ఆరాధన సేవ కార్యక్రమాలు జరుగుతాయని ఇంజరం శ్రీ షిరిడిసాయి ధర్మపరిషత్ వ్యవస్థాపకులు, ప్రముఖ జ్యోతిష్యులు శ్రీ రామమూర్తి సిద్ధాంతి గారు తెలిపారు. 2 వ తేదీ గురువారం ఉదయం 7.49 నిమిషములకు కలశస్థాపన, 5 వ తేదీ ఆదివారం ఉదయం విశేష భస్మార్చనసాయంత్రం విశిష్ట దీప సేవ జరుగుతుందన్నారు. 6 వ తేదీ సోమవారం శ్రీసాయి సత్య వ్రతము జరుగుతుందని తెలిపారు. అంతరంగా కలశ ఉద్వాసన సాయంత్రం 3 గంటలకు గ్రామోత్సవము జరుగుతుందని చెప్పారు. భక్త మహాశయ అందరూ ఆలయానికి విచ్చేసి పై కార్యక్రమంలో పాల్గొని శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్ వారి కృపను పొందగగలరని ఆయన కోరారు. ఉభయ సంధ్యలలో అర్చన సేవా కార్యక్రమములు, హారతి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. యావన్మంది భక్త మహాశయులు తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి అనుగ్రహం పొందగోరుచున్నాము, గోత్రనామములతో అర్చన సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక రాజాధిరాజ యోగిరాజ వరేణ్య సమర్థ సద్గురు శ్రీ శ్రీ శ్రీ సాయినాథ్ మహారాజ్ భక్తుల సౌజన్యంతో జరుగుతుందన్నారు.

## హసన్ బాధలో కూటమి నేతలు ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ





రామచంద్రపురం, అక్టోబర్ 1( శ్రీచక్ర)డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో సీనియర్ టిడిపి నాయకులు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, వార్డు సభ్యులు చోడిశెట్టి పాండురంగారావు తదితర కూటమి నాయకులు కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేయడం జరిగింది.అదేవిధంగా కూటమి నాయకులు గ్రామస్థులతో కలిసి ఆత్మ నిర్భల్ భారత్ స్వదేశీ సంకల్ప ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి,సచివాలయం, రెవిన్యూ సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా స్వదేశీ వస్త్రాలు కొనుగోలు కార్యక్రమంలో బిజెపి శ్రేణులు.ఆదివారపుపేటలో చేనేత వస్త్రాలు కొనుగోలు



రామచంద్రపురం,అక్టోబర్ 1 (శ్రీచక్ర)డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం ఆదివారపుపేట గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, మండల బిజెపి సేవా పక్వాద కన్వీనర్, హసన్ బాద గ్రామసర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, సేవాపక్వాడ కో కన్వీనర్ తోలేటి సూర్య తదితర బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ప్రతీ ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారపుపేట చేనేత సొసైటీలో స్థానిక బిజెపి నాయకులు చేనేత ఖాదీ వస్త్రములు కనుగోలు చేశారు.అనంతరం బిజెపి నాయకులు గ్రామస్థలచే ఆత్మ నిర్భల్ భారత్ స్వదేశీ సంకల్ప ప్రతిజ్ఞ చేయించి తగ్గిన జీఎస్టీ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా ప్రధాని మోదీ, దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లకు బిజెపి నాయకులు ధన్యవాదములు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆరె స్సన్ నాయకులు బి. వి.బి.ఎల్.నారాయణ,కూటమి నాయకు లు, మండల యువమోర్చా నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఈతకోట శ్రీ కనకదుర్గమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్





రావులపాలెం, అక్టోబర్ 01 (శ్రీచక్ర): అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్న డిఎస్పీ మురళీ మోహన్ మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో జాతీయ రహదారి చెంతనే కొత్త సెంటర్ నందు కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మవారిని బుధవారం నాడు కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ దర్శించుకున్నారు. దసరా పదోవ రోజున శ్రీ మహిషాసుర మర్ధిని దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి కుటుంబ సమేతంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. వీరికి ఆలయ కమిటీ చైర్మన్ వెలుగట్ల రామకృష్ణ.కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆయన కుటుంబ సభ్యుల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు ఖండవిల్లి నారాయణ చార్యులు (నాని) ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం డిఎస్పీ మురళీ మోహన్ మాట్లాడుతూ అనుకున్న పనుల నెరవేర్చే దేవతగా ఈతకోట శ్రీ కనకదుర్గమ్మఅమ్మవారు ప్రసిద్ధి చెందారన్నారు. అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని కుటుంబ సభ్యులతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నామన్నారు. ఈ సందర్భంగా బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంద్రోతు వీరగోవిందరావు పలువురు గ్రామ పెద్దలు ఆయన్ని మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. దర్శనానికి విచ్చేసిన ఆయన్ని స్వాగతం పలికిన వారిలో ఆలయ కమిటీ చైర్మన్ తో పాటుగా కమిటీ సభ్యులు ఈరి నాగరాజు. జనిపిరెడ్డి రామకృష్ణ (బుల్లికిట్టయ్య). గంద్రోతు గౌతమ్.మానే అన్నవరం. మోటూరి సత్తిపండు.మట్టా సత్తిబాబు.ప్రజా సేవకుడు. వివి వినాయక్ సేవా యూత్ సర్కిల్ అధ్యక్షులు గంద్రోతు దుర్గాసురేష్. తదితరులు ఉన్నారు

## జిఎస్టి సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయం

### జిఎస్టి 2.0 తో రాష్ట్ర ప్రజలకు 8 వేల కోట్ల ఆదా
### సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీలో మంత్రి సుభాష్






రామచంద్రపురం, అక్టోబర్ 1 (శ్రీచక్ర)జీఎస్టీ సంస్కరణలు ద్వారా పేద, మధ్యతరగతి వారితోపాటు అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడటంతో పాటు ఆదాయం రెట్టింపు అవుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం రామచంద్రపురంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుందని అన్నారు. నాలుగు స్లాబులుగా ఉండే జిఎస్టిని కేంద్రం రెండు స్లాబులుగా సంస్కరించింది అన్నారు. నిత్యవసర వస్తువులు,మందులపై జీరో శాతం జిఎస్టి అమల్లోకి తెచ్చిందన్నారు. రైతులకు మేలు చేసే పరికరాలపై 8 నుంచి 5 శాతానికి తగ్గించారన్నారు. సులభతరమైన జీఎస్టీ వ్యాపారులకు అమ్మకాల పెరుగుదల, వ్యవసాయ యంత్రాలపై ఉన్న 12 శాతం ఉన్న జీఎస్టీ ను 5 శాతానికి తగ్గించడం, ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ గిఫ్ట్ గా అభివర్ణించారు. ఎం ఎస్ ఎం లపై ఉన్న 28 శాతాన్ని 12 శాతానికి తగ్గించి మేలు చేశారన్నారు. చిరు వ్యాపారులకు, వ్యవసాయ, విద్యా రంగాలకు మేలు జరిగేలా జిఎస్టి తగ్గించారన్నారు. మనం తయారు చేసిన వస్తువులు మనమే కొనుక్కునే విధంగా ఉండాలని, దీని ద్వారా ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. రాష్ట్ర ప్రజలకు 8 వేల కోట్లు మేర ప్రయోజనం చేకూరనుందని అన్నారు. రాష్ట్రంలో సుమారు 60 వేల సమావేశాలు నిర్వహించి, 1.60 కోట్ల కుటుంబాలను కలిసి జీఎస్టీ ప్రయోజనాలు వివరించేలా కార్యాచరణ ప్రభుత్వం రూపొందించింది అన్నారు. జిఎస్టి తగ్గింపు వల్ల ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, నియోజకవర్గం మండలాల అధ్యక్షులు ఉండవిల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, మేడిశెట్టి రవికుమార్, చావ్వకుల నారాయణ మూర్తి, కూటమి నాయకులు గరికపాటి సూర్య నారాయణ,చందమామ వాసు, కవల నానాజీ, కంచుమర్తి బాబురావు, దంగేటి గౌరీ శంకర్, నారాపురెడ్డి బలరాం, శంకర్,పలివెల ప్రకాష్, మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, విజయలక్ష్మి, పెద్ద ఎత్తున కూటమి పార్టీ నాయకులు, డీసీ లు, క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు, వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పేదలకు ఆసరా

### అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ విష ప్రచారం
### పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి సుభాష్





రామచంద్రపురం, అక్టోబర్ 1 (శ్రీచక్ర) నిరుపేదల బతుకుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఆసరగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రామచంద్రపురంలో 14, వార్డుతోపాటు పలు వార్డుల్లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 62 లక్షల 95 వేల మందికి రూ.32,520 కోట్లు వెచ్చించి ఎన్టీఆర్ భరోసా పథకం కోసం కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సంపూర్ణంగా అమలు చేసామన్నారు. స్త్రీ శక్తి పథకం, తల్లికి వందనం పథకం, అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు. జీఎస్టీ రేట్లు భారీగా తగ్గించి ప్రజలకు మేలు జరిగేలా చేసామన్నారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి కలిగించా మన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చామన్నారు. అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విచాప్రచారం చేస్తుందని అన్నారు. ఆ విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు మంత్రి సుభాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం,గడి గోవిందు, కూటమి పార్టీ నాయకులు, ఆయా పంచాయతీల సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహిళా ఆరోగ్యంతోనే మెరుగైన సమాజం స్వస్థ నారి సశక్త అభియాన్లో మంత్రి తండ్రి సత్యం





రామచంద్రపురం, అక్టోబర్ 1 (శ్రీచక్ర) మహిళల ఆరోగ్య భద్రత కోసం, వారిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం సాధించవచ్చని మంత్రి తండ్రి సత్యం పేర్కొన్నారు. స్వస్త్ నారీ సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం, అనంతరం జరిగిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు అన్ని గ్రామీణ, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ఏరియా హాస్పిటల్, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించి, మహిళలకు వైద్య సేవలు అందించారన్నారు. మహిళల్లో గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వాటిపై అవగాహన కల్పించారన్నారు. అలాగే మహిళలు, కిషోర్ బాలికలలో రక్తహీనతను గుర్తించి తగు చికిత్స, గర్భిణీ స్త్రీలకు, కిషోర్ బాలికలకు రక్త పరీక్షలు, పిల్లలలో సికిల్ సెల్ ఎనీమియా గుర్తించి వారికి చికిత్సలు అందించారన్నారు. ఏరియాశఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా యుక్త వయసు బాలికలు మహిళలు ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించుకొని జీవించాలన్నారు. అలాగే రక్త పరీక్షలు నిర్వహించడం, ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందించడం, వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం, గర్భిణీ స్త్రీలకు ఎం సి పి కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. మహిళలు ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, వైద్యులు కార్తీక్, చక్రధర్, కె. లక్ష్మి, ఆసుపత్రి కమిటీ మెంబర్ జల్లి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ, మేడిశెట్టి రవికుమార్, సలాది రమేష్, గరికపాటి సూర్యనారాయణ, కంచుమర్తి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్ధిని దేవిగా భక్తులకు దర్శనం కుయ్యేరులో ఆకట్టు కున్న రావణాసుర సంహారం





కాజులూరు, అక్టోబర్ 1 (శ్రీచక్ర)శరన్నవరాత్రుల్లో భాగంగా పదోవ రోజు బుధవారం శ్రీ మహిషాసురమర్ధిని దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కాజులూరు మండల పరిధిలో కోలంక , గొల్లపాలెం, కుయ్యేరు కాజులూరు, జగన్నాథగిరి, పెనుమల్ల, అంద్రంగి, మంజేరు, శీల తదితర గ్రామాల్లో అమ్మవారు ఆయాచోట్ల మహిషాసుర మర్ధిని గా దర్శనమిచ్చారు. కుయ్యేరు గ్రామంలో రావణాసుర సంహారం కార్యక్రమాన్ని కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా చేపట్టారు. సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి రావణాసురుడు నిలువెత్తు కటౌట్ ను తయారు చేసి రిమోట్ కంట్రోల్ తో ఈ సాహార కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజల సైతం భారీగా తరలివచ్చారు. దీంతో ఇక్కడ చేసిన ఈకార్యక్రమం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.యానం -ద్రాక్షారామం ప్రదాన రహదారిని ఆనుకొని ఉన్న ఈ ఆలయం పక్కన గల కాలువ గట్టు మీద ఈ రావణాసుర సంహార కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలానే గత పది రోజుల నుంచి ప్రారంభమైన ఈ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉదయం సాయంత్రం గ్రామానికి చెందిన కొర్ల రాంబాబు దంపతులు, నందికోళ్ళ నాగేశ్వర దంపతులు భరతనాట్యం, లలితా పారాయణం, గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకునని తదితర కార్యక్రమాలు చేపట్టారు. గురువారం కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున దసరా సంబరాలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.


# మండలిలో బలం కోసం కసరత్తు

విజయవాడ, అక్టోబరు 1, ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలాన్ని కూడా తీసుకొని గట్టిగానే పోరాడుతోంది. ఏపీ శాసనసభలో ఆ పార్టీకి సంఖ్యా బలం తక్కువ. కానీ శాసనమండలి వేదికగా ప్రభుత్వ నిర్ణయాలను తప్పుపడుతోంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పావులు కదుపుతోంది. ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులను అడ్డుకుంటుంది. ఈ క్రమంలో తాజాగా రాజకీయ హింసలో బలైన ఓ వ్యక్తి కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలనుకున్న కూటమి ప్రభుత్వానికి శాసనమండలిలో చుక్కెదురు అయ్యింది. ఆ బిల్లును శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంది. ఈ క్రమంలోనే కూటమి పునరాలోచనలో పడింది. 2019లో వైసీపీఅధికారంలోకి వచ్చిన తర్వాత ఇదే పరిస్థితి ఎదురయింది. శాసనసభలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉంది. కానీ శాసనమండలిలో మాత్రం తెలుగుదేశం పార్టీ హవా కొనసాగింది. ఈ క్రమంలో మూడు రాజధానులకు సంబంధించిన బిల్లు శాసనమండలిలో ఆమోదానికి నోచుకోలేదు. టిడిపి ఎమ్మెల్సీలు అడ్డుకోవడంతో ఆ పరిస్థితి ఎదురయింది. దీనిని తీవ్ర అవమానంగా భావించారు అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి. ఏకంగా శాసనమండలి రద్దుకు శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద ఆ నిర్ణయం పెండింగ్లో ఉండిపోయింది. అయితే ఇప్పుడు అదే పరిస్థితి టిడిపి కూటమికి ఎదురు కావడంతో.. ఏం చేయాలన్న ఆలోచనలో ఉంది కూటమి ప్రభుత్వం.అయితే తాజాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఏసురత్నం కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ హింసలో చనిపోయిన వ్యక్తి కుమారుడికి ఉద్యోగం ఇవ్వడంలో తప్పు లేదని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన విషయంలో చర్చ ప్రారంభం అయ్యింది. ఆయన పార్టీ మారే ఉద్దేశంతో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఎప్పుడైతే బిల్లుకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పావులు కదిపిందో.. అప్పుడే టిడిపి కూటమి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలను ఆకర్షించే ప్రయత్నం చేసిందని టాక్ వినిపిస్తోంది. ఈ క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఏసురత్నం ఈ తరహా వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్ అవుతోంది. ఏసు రత్నం పోలీస్ శాఖలో పనిచేసేవారు. వడ్డెర కులానికి చెందిన ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి 2019లో పోటీ చేశారు. ఓటమి చవి చూడడంతో జగన్మోహన్ రెడ్డి ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. అయితే తాజాగా మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. ఆయన మనసు మారినట్లు సమాచారం.వచ్చే శాసనసభ సమావేశాల నాటికి శాసనమండలిలో టిడిపి కూటమికి స్పష్టమైన ఆధిక్యత లభించేలా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్సీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. మరికొందరు పదవీ విరమణ చేశారు. ఇంకొందరు కూటమితో టచ్ లో ఉన్నారు. దీంతో ఓ నలుగురు ఎమ్మెల్సీలను ఇటు వైపు లాక్కుంటే.. తప్పకుండా శాసనమండలి కూటమి చేతిలోకి రావడం ఖాయం. అయితే తాజాగా వైసీపీ ఎమ్మెల్సీ ఏసురత్నం వ్యాఖ్యలతో ఒకరు ఖాయమని తెలుస్తోంది. మిగతా ముగ్గురు ఎవరన్నది తేలాల్సి ఉంది.

# కాంట్రావర్శీలకు అనంతపురం ఎమ్మెల్యే

అనంతపురం, అక్టోబరు 1, పెద్ద హీరో కొత్త సినిమా రిలీజవుతోందంటే చాలు? ఆ ఎమ్మెల్యేకి వణుకు పుడుతోందట. నా ప్రమేయం ఉన్నా? లేకున్నా? ఏదోఒక గొడవ కొంప మీదికి వస్తోందంటూ? తల పట్టుకుంటున్నారట ఆ శాసనసభ్యుడు. జూనియర్ ఎన్టీఆర్, పవన్‌కళ్యాణ్ మధ్య నలిగిపోతున్నారు. కూటమి ఎమ్మెల్యేలు కొందరు కేరాఫ్ కాంట్రవర్సీ అవుతున్నారు. ఇందులో సీనియర్స్, సూపర్ సీనియర్స్ సంగతి ఎలా ఉన్నా? కొత్తగా వచ్చిన వాళ్ళు కూడా ఆ విషయంలో తగ్గేదేలే అంటుండటంతో? పార్టీలకు తలనొప్పులు పెరుగుతున్నాయి. అలాంటి వాళ్ళలో ఫస్ట్‌లైన్‌లో ఉంటున్నారు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. రాప్తాడు మండలం బండమీద పల్లికి చెందిన దగ్గుపాటి.. తెలుగుదేశం పార్టీలో మొదటి నుంచి కీలకంగా ఉండేవారు. ఎంపీపీగా గెలిచారు. అయినా? 2024 ఎన్నికలకు రెండు నెలల ముందు నుంచి మాత్రమే ఆయన పేరు బాగా తెరపైకి వచ్చింది. టీడీపీ అధిష్టానం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వడం, కూటమి వేవ్‌లో గెలిచేయడం చకచకా జరిగిపోయాయి. అయితే.. గెలిచాకే దగ్గుపాటికి అసలైన సవాళ్ళు ఎదురవుతున్నాయి. మద్యం దుకాణాలు, సివిల్ మ్యాటర్లు, భూ పంచాయతీలు.. ఇలా ఒకటేంటి, అన్ని రకాల దందాల్లో ఆయన అనుచరులు తలదూర్చి దొరికిన కాడికి దోచుకుంటున్నారన్న ప్రచారం జోరుగా జరుగుతోంది.ఎమ్మెల్యే అనుచరులు పలువురి పేర్లు బయటికి వచ్చాయి కూడా. అదే సమయంలో ఎమ్మెల్యే మాట్లాడిన పలు ఆడియో కాల్స్ వెలుగు చూసి కలకలం రేపాయి. మరీ ముఖ్యంగా ఒకటైతే? కేవలం అనంతపురం నియోజకవర్గాన్నే కాకుండా మొత్తం రాష్ట్రాన్నే ఒక కుదుపు కుదిపేసింది. జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్ 2 సినిమా రిలీజ్ సందర్భంగా లీకైన ఆడియో కాల్ సంచలనం రేపింది. జూనియర్ ఎన్టీఆర్‌ని కించపరిచేలా ఒక అభిమానితో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడిన మాటలు బయటికి లీకై? రచ్చకు దారితీశాయి. వాటిని ఎమ్మెల్యే దగ్గుబాటి వెంటనే ఖండించినా? ఈ వివాదం మొత్తం రెండు రాష్ట్రాల్లో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు కోపం తెప్పించింది. ఎన్టీఆర్ అభిమానులు దగ్గుపాటి ఇంటిని ముట్టడించారు. దాదాపు నెలరోజుల పాటు ఆ వివాదం నడిచింది. ఇక తాజాగా వివాదం డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు సంబంధించినది. పవన్ నటించిన ఓజీ సినిమా విషయంలో కూడా వివాదంలో ఇరుక్కున్నారు ఎమ్మెల్యే దగ్గుపాటి. ఆయన పేరుతో? హీరో పవన్‌కు ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా ఈ సినిమా సూపర్ హిట్ అంటూ కామెంట్స్ వచ్చాయి. అదే సందర్భంలో అనంతపురం నగరంలోని అన్ని థియేటర్లు మన అదుపులోనే ఉన్నాయి, అన్నింటిలోనూ పవన్ కళ్యాణ్ సినిమాలు ఆడించాలంటూ అదే ఎక్స్ ఖాతా నుంచి మెసేజ్‌లు వచ్చాయి. దాంతో మొన్నటికి మొన్న ఎన్టీఆర్ సినిమాను వ్యతిరేకించడం, ఇప్పుడు పవన్ కళ్యాణ్ సినిమాకు అనుకూలంగా కామెంట్స్ చేయడం ఏంటంటూ? వివాదం మొదలైంది.అందునా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కావడంతో దీనిపై రివర్స్ ట్రోలింగ్ మొదలైంది. ఈ విషయం తెలిసి ఒక్కసారిగా కంగుతిన్నారట ఎమ్మెల్యే. తనకు బీభత్సంమైన డ్యామేజ్ జరుగుతోందని గుర్తించి తానసలుఎలాంటి ట్వీట్స్ చేయలేదని క్లారిటీ ఇచ్చారు. వెంటనే ఆయన సోషల్ మీడియా టీం ఈ విషయం మీద పోలీసు కంప్లయింట్ కూడా ఇచ్చింది. ఎమ్మెల్యే పేరుతో ఎవరో.. ఫేక్ అకౌంట్ క్రియేట్ చేశారని, ఆ ఫేక్ నుంచే ఇలాంటి మెసేజ్‌లు పెడుతున్నారన్నది ఫిర్యాదు సారాంశం. ఇలాంటి మెసేజ్‌లను ఎవరూ నమ్మవద్దని ఆయన పదేపదే చెప్పుకోవాల్సి వచ్చింది. ఈ విషయంలో ఎమ్మెల్యే ప్రమేయం లేకున్నా ఆయన ఇరుక్కున్నారన్నది సన్నిహితుల మాట. ఇటు ఎన్టీఆర్ సినిమాకు నెగిటివ్, అటు పవన్ కళ్యాణ్ సినిమాకు పాజిటివ్ కామెంట్స్‌తో? అనంతపురం ఎమ్మెల్యేకు సినిమా గండం పొంచి ఉందన్న టాక్ వినిపిస్తోంది. ఆయన ప్రమేయం ఉందా లేదా అన్న చర్చను పక్కనపెడితే? పెద్ద హీరోల సినిమా విడుదలైన ప్రతిసారి ఆయనకు మాత్రం తిప్పలు తప్పడం లేదని చెప్పుకుంటున్నారు.

## శిద్ధా రాఘవరావుకు రాని గ్రీన్ సిగ్నల్



ఒంగోలు, అక్టోబరు 1,మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు తెలుగుదేశం పార్టీలో చేరాలనుకున్నారు. అయితే ఆయన చేరికకు మాత్రం గ్రీన్ సిగ్నల్ దొరకలేదని తెలిసింది. అందుకే శిద్ధా రాఘవరావు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారని తెలిసింది. శిద్ధా రాఘవరావు ప్రస్తుతం తన వ్యాపారాలకే పరిమితమయ్యారు. ప్రకాశం జిల్లాలో గ్రానైట్ సంస్థల వ్యాపారాన్నినిర్వహిస్తూ ఆయన సమయాన్ని గడుపుతున్నారు. అదే సమయంలో తన సామాజికవర్గానికి చెందిన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అంతే తప్ప రాజకీయ కార్యక్రమాల్లో మాత్రం ఆయన పాల్గొనడం లేదు. ఆయన ఆర్థికంగా స్థితిమంతుడు కావడంతో పాటు వైశ్య సామాజికవర్గానికి చెందిననేత కావడంతో సహజంగా రాజకీయ పార్టీలు ఆయన చేరికకు స్వాగతం చెబుతాయి. 2014 ఎన్నికల్లో శిద్ధా రాఘవరావు దర్శి నియోజకవర్గం నుంచి పోటీ చేసి టీడీపీ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తర్వాత చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్నారు. ఐదేళ్ల పాటు శిద్ధా రాఘవరావు మంత్రిగా ఉన్నారు. తర్వాత 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. తర్వాత శిద్ధారాఘవరావుకు చెందిన గ్రానైట్ కంపెనీలపై భారీగా జరిమానాలను విధించింది. దీంతో శిద్ధా రాఘవరావు కుటుంబం టీడీపీని వదిలి పెట్టి వైసీపీలో చేరింది. వైసీపీలో పెద్దగా యాక్టివ్ గా లేకపోయినప్పటికీ శిద్ధా రాఘవరావు వైసీపీలో చేరడంతో మొన్నటి ఎన్నికల్లో దర్శి నియోజకవర్గం నుంచి గొట్టిపాటి కుటుంబానికి చెందిన గొట్టిపాటి లక్ష్మికి చంద్రబాబు సీటు కేటాయించారు. దీంతో శిద్ధా రాఘవరావును ఒంగోలు పార్లమెంటుకు పోటీ చేయించాలని చూసినా కుదరలేదు. ఇక 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శిద్ధా రాఘవరావు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఒక దశలో చంద్రబాబు నాయుడును కలిసి తిరిగి టీడీపీలో చేరాలని భావించినా అందుకు కీలక నేత ఒకరు అంగీకరించలేదని సమాచారం. వైసీపీకి రాజీనామా చేశారు. శిద్ధా రాఘవరావు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. వైశ్య సామాజికవర్గం కార్యక్రమాల్లోనే ఆయన పాల్గొంటున్నారు. దీంతో పాటు కూటమి ప్రభుత్వంలోని నేతలతో ఆయన టచ్ లో ఉంటున్నారని, అయితే ఆయన చేరిక మాత్రం ఇప్పట్లో ఉండదని మాత్రంచెబుతున్నారు. మొత్తం మీదశిద్ధా రాఘవరావు ఇప్పుడు ఏ పార్టీలో లేకుండా ఆయన తన పని తాను చూసుకుంటున్నారు.

# పాపం సుజనా చౌదరి

విజయవాడ, అక్టోబరు 1, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సుజనా చౌదరి హ్యాపీగా లేరని తెలుస్తుంది. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో టిక్కెట్లను ఇప్పించిన వ్యక్తి ఇప్పుడు బీజేపీలో టిక్కెట్ కోసం అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ఎన్నికల్లో విజయవాడ పార్లమెంటు స్థానాన్ని సుజనా చౌదరి ఆశించారు. కానీ తెలుగుదేశం పార్టీకి పొత్తులో భాగంగా వెళ్లింది. మరొకస్థానమయినా కేటాయిస్తారనుకున్నారు. కానీ చివరకు బీజేపీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి సుజనా చౌదరిని పరిమితం చేసింది. రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించిన సుజనా చౌదరి ఇప్పుడు కేవలం పశ్చిమ నియోజకవర్గానికే లిమిట్ కావాల్సివచ్చింది. పార్టీ అధ్యక్ష పదవిని ఆశించినప్పటికీ అది మాధవ్ కు దక్కడంతో ఆయన హతాశులయ్యారు.ఇక బీజేపీ నుంచి రాష్ట్ర మంత్రివర్గంలో తనకు చోటు దక్కుతుందని భావించినప్పటికీ అది కూడా చివరకు దక్కలేదు. నామమాత్రపు ఎమ్మెల్యేగానే ఆయన మిగిలిపోవాల్సి వచ్చింది. గెలిచారు కాబట్టి విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అడపా దడపా పర్యటిస్తున్న సుజనా చౌదరి ఎక్కువ సమయాన్ని హైదరాబాద్ లోనే గడుపుతున్నారని అంటున్నారు. ఆయన ఢిల్లీ ప్రయాణాలు కూడా పెద్దగా చేయడం లేదు. ఒకనాడు ఢిల్లీలో బీజేపీ పెద్దల వద్ద దగ్గరగా మసిలిన సుజనా చౌదరి నేడు పశ్చిమ నియోజకవర్గంలోని బీజేపీ ద్వితీయ శ్రేణి నేతలతో ముచ్చటించుకోవాల్సి వస్తుంది. ఇది ఆయనలోని అసహనం బయటకు అప్పుడప్పుడు కనిపిస్తుంది. బీజేపీపై ఆగ్రహమా? కూటమి ప్రభుత్వంపై కోపమా? అన్నది తెలియదు కానీ మొత్తం మీద ఆయన అసంతృప్తిలో ఉన్నారు. ఇటీవల ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి కూటమి ప్రభుత్వంపై సంచలన కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేడు నెలలు గడుస్తున్నప్పటికీ గత వైసీపీ ప్రభుత్వ పాలనలానే నడుస్తుందని అన్నారు. అమరావతి రైతుల సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేడు నెలలవుతున్నా వారి సమస్యలను పరిష్కరించలేదన్నారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణంపై గతంలో విపక్షంలో ఉన్నప్పుడు అనేక విమర్శలు చేశామని, అయితే అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలవుతున్నప్పటికీ దానిపై ఇంతవరకూ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇలా సుజనా చౌదరి తమ అక్కసును ఇలా వెళ్లగక్కుతున్నారని అంటున్నారు. మరి సుజనా చౌదరి ఆంతర్యమేంటో తెలియదు కానీ మొత్తం మీద ఆయన కొంత అసహనంగానే ఉన్నట్లు కనిపిస్తుంది.



## డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా నాపై కేసులు పెడుతున్నారు.

### తిరుపతిలో మిథున్ రెడ్డి మీడియా సమావేశం

తిరుపతి,ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎదుర్కోడానికి నేను సిద్ధం . వెనక్కితగ్గే పరిస్థితి లేదని ఎంపి మిథున్ రెడ్డి అన్నారు. జైల్లో ఖైదీగా ఉండాల్సిన పరిస్థితి వచ్చింది . కోర్టు పెట్టిన ఆంక్షలు మేరకు పూర్తి స్థాయి వివరాలు వెల్లడించలేక పోతున్నానని అన్నారు. గతంలో ఎయిర్ పోర్ట్ లో జరిగిన సంఘటనపై నన్ను, చెవిరెడ్డి, బియ్యపు మధుసూదన్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. టీడీపీ అధికారంలో ఉంటే నాపై హరాస్మెంట్ కేసులు పెడుతూనే వస్తున్నారు. నాకు అండగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి, పార్టీ కార్యకర్తలకు నా ధన్యవాదాలు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా నాపై కేసులు పెట్టి, ప్రభుత్వం చేసే తప్పులను కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. జైల్లో టెరరిస్టులను, ఉగ్రవాదులను పెట్టినట్లు నన్ను పెట్టారు . వేరొకరితో మాట్లాడే పరిస్థితులు లేకుండా చేశారు . సౌకర్యాల విషయంలో కోర్టు ఆదేశాలను జైలు అధికారులు అమలు చేయలేదు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి కోర్టు ఆదేశాలు అమలు చేయలేక పోయారని నమ్ముతున్నానని అన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం నాపై ప్రత్యేక నిఘా ఉంచారు. విజయవాడలో సీసీ కెమెరాలను పర్యవేక్షించారని సమాచారమని అన్నారు.

## శ్రీలంక జైలు నుంచి తిరిగివచ్చిన మత్స్యకారులు

కాకినాడ,నావిగేషన్ లోపంతో 56 రోజులు శ్రీలంకలో చిక్కుకుని కూటమి ప్రభుత్వం కృషితో జాఫ్నా జైలు నుంచి విడుదలై కాకినాడ చేరుకున్న నలుగురు మత్స్య కారులను పోర్టు కోస్ట్ గార్డ్ కార్యాలయం వద్ద సత్కరించారు.ఈకార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్,కర్రి పద్మశ్రీ, డీసీసీబీ చైర్మన్ తుమ్మలబాబు పాల్గొన్నారు.ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వ సాయంతో తమను వి డిపించిన సీఎం చంద్రబాబు చిత్రపటానికి మత్స్యకారులు పాలాభిషేకం చేశారు.

# పెట్టుబడుల కోసం పరుగో... పరుగు

విశాఖపట్టణం అక్టోబరు 1, విశాఖలో అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు జరగనుంది. ప్రతిష్టాత్మకంగా నిర్వహించి ఏపీకి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఇప్పటికే సీఎం చంద్రబాబు, నారా లోకేష్ బృందం సింగపూర్లో పర్యటించింది. అక్కడి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించింది. అయితే తాజాగా విశాఖలో పెట్టుబడుల సదస్సుకు సంబంధించి ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్. మధ్యాహ్నం కి ఢిల్లీ చేరుకొని.. ఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఐటిసి మౌర్యలో జరిగే సిఐఐ పార్ట్నర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. అక్కడే పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తారు. సీఐఐ ఆధ్వర్యంలో విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సుకు తరలిరావాలని కోరనున్నారు.విశాఖ పెట్టుబడుల సదస్సును ఏపీ ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ముందుగానే సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే సీఎం చంద్రబాబు బృందం సింగపూర్ లో పర్యటించి అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశం అయింది. విశాఖలో జరిగే పెట్టుబడుల సదస్సుకు వస్తే ఏపీ ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సాహాలు అందిస్తామని చెప్పారు సీఎం చంద్రబాబు. అంతకుముందు లండన్ లో పర్యటించారు నారా లోకేష్. అలాగే దావోస్ పర్యటనకు కూడా వెళ్లారు. ఆ సమయంలో కూడా దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సమావేశం అయ్యారు. వారితో ప్రత్యేక రోడ్డు షో నిర్వహించారు. వాటి ఫలితాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. విశాఖ సదస్సుతో భారీగా పెట్టుబడులు తేవాలన్నది ప్రభుత్వ ప్రణాళికగా తెలుస్తోంది.మరోవైపు ఏపీ మంత్రుల బృందం దక్షిణ కొరియాలో పర్యటించింది. విశాఖలో నిర్వహించనున్న పారిశ్రామిక పెట్టుబడుల సదస్సుకు తరలి రావాలని అక్కడి ప్రతినిధులను కోరారు మంత్రులు. మంత్రులు నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి తో పాటు సీనియర్ అధికారులు ఈ బృందంలో ఉన్నారు. దక్షిణ కొరియా రాజధాని సీయోల్ లో ఎల్జి కంపెనీ ప్రతినిధులతో మంత్రుల బృందం సమావేశం అయింది. మరోవైపు విద్యుత్తు వస్తువుల తయారీకి సంబంధించి ఎల్ ఎస్ గ్రూప్ కంపెనీ ప్రతినిధులతో కూడా సమావేశం అయింది. మెడికల్, స్మార్ట్ సూట్ తయారీలో అగ్రగామిగా ఉన్న సు ఆల్ సంస్థ చైర్మన్ చివోంగు లీతో కూడా సమావేశం అయ్యింది మంత్రుల బృందం. వారంతా విశాఖ పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రుల బృందం చెబుతోంది. మొత్తానికైతే విశాఖలో పెట్టుబడుల సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది ఏపీ ప్రభుత్వం. సీఎం చంద్రబాబు తో పాటు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మరి ఈ పెట్టుబడుల సదస్సులో ఏ స్థాయిలో.. పరిశ్రమలు ఏర్పాటుకు దిగ్గజ పారిశ్రామికవేత్తలు ముందుకొస్తారో చూడాలి.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .. రాష్ట్ర వృద్ధి లక్ష్యాలను, పెట్టుబడుల ఆకర్షణ విధానాలను ఢిల్లీ వేదికగా జరిగిన సదస్సులో పారిశ్రామిక లోకానికి వివరించారు. ఢిల్లీలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ పార్టనర్‌షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు.. ఏపీలో ఉన్న పెట్టుబడి అవకాశాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ డాక్యుమెంటరీని సీఎం చంద్రబాబు ఆవిష్కరించిన తర్వాత మాట్లాడారు. ఆదాయాన్ని సృష్టించడం ద్వారానే ప్రజలకు మెరుగైన సేవలను అందించగలమని పేర్కొన్న చంద్రబాబు.. తద్వారా పేదరికాన్ని సమూలంగా నిర్మూలించగలమని స్పష్టం చేశారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ 8.25 శాతం వృద్ధిరేటును సాధించిందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 15 నెలల్లోనే పలు కీలక విధానాలను తీసుకువచ్చిందని వెల్లడించారు. సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని తేల్చి చెప్పారు. ఏపీ ఇప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారినట్లు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏడోసారి సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించబోతున్నట్లు తెలిపిన చంద్రబాబు.. రాష్ట్రాలను ప్రమోట్ చేయడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి సీఐఐ ఒక శక్తిమంతమైన వేదిక అని వెల్లడించారు.భారత్ నుంచి దావోస్ వెళ్తున్న నాయకుల్లో తాను ముందుంటానని.. సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రపంచ పారిశ్రామికవేత్తలతో తాము సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రాల భాగస్వామ్యం లేకుండా భారత దేశ వృద్ధి సంపూర్ణం కాదని ఈ సందర్భంగా చంద్రబాబు తేల్చి చెప్పారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 నినాదంతో తాము ముందుకెళు_న్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2.47 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ లక్ష్య సాధన కోసం 10 నిర్దిష్ట విధానాలను అనుసరిస్తున్నామని చెప్పారు.ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యంతో కూడిన సమ్మిళిత వృద్ధిరేటు (పీ4 విధానాన్ని) విధానం అమలు చేస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న అతిపెద్ద బలమని.. రాష్ట్రంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మరిన్ని ఎయిర్‌పోర్టులు నిర్మించాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఏపీని ఉత్తమమైన లాజిస్టిక్స్‌కు కేంద్రంగా మార్చే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు. స్పేస్ సిటీ, ఎలక్ట్రానిక జనవరి నాటికి అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ ఏర్పాటు చేస్తామని.. 2 ఏళ్లలో రాష్ట్రంలోనే క్వాంటం కంప్యూటర్ల తయారీని చేపడతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## వీరభద్రస్వామి మిస్

విజయనగరం అక్టోబరు 1,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కొందరు నేతలు కనిపించడం మానేశారు. రాజకీయాల నుంచి తప్పుకున్నారా? లేక కావాలనే బయటకు రావడం లేదా? అన్నది అర్థం కావడం లేదు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో వైసీపీ నేతలు యాక్టివ్ గా లేరు. గతంలో మంత్రులుగా పదవులు వెలగబెట్టిన వారు, కీలకమైన పదవులు దక్కించుకున్న వారు సయితం గత పదిహేడు నెలలుగా ముఖం చాటేస్తున్నారు. జగన్ ఎన్ని సార్లు క్రియాశీలకంగా వ్యవహరించాలని చెబుతున్నప్పటికీ వారిలో మార్పు రావడం లేదు. వారిలో కోలగట్ల వీరభద్రస్వామి ఒకరు. విజయనగరం నియోజకర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి పేరు కూడా వినిపించడం లేదు. కనిపించడం లేదు. . 2019 ఎన్నికల్లో కోలగట్ల వీరభద్రస్వామి విజయనగరం నియోజకవర్గం నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. నాడు టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతి రాజు కుమార్తె ఆదితి గజపతి రాజును ఓడించి శాసనసభలోకి అడుగుపెట్టారు. అయితే కోలగట్ల వీరభద్రస్వామి వైశ్య సామాజికవర్గం కావడంతో జగన్ మంత్రివర్గంలో తనకు స్థానం దక్కుతుందని భావించారు. కానీ నాడు మాత్రం కోలగట్ల వీరభద్రస్వామికి జగన్ కేబినెట్ లో చోటు దక్కలేదు. నాడు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ కు ఆ సామాజికవర్గం కోటాలో మంత్రి పదవి లభించింది.

# స్పోర్ట్స్ న్యూస్

## ఇండియాకు ఆసియా కప్ ఎప్పుడొస్తుంది..

ముంబై, అక్టోబరు 1, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చీఫ్, ఆసియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధిపతి మోహ్సిన్ నఖ్వీ తీరు వివాదస్పదంగా మారుతోంది. ఆసియాకప్ ముగిసిన తర్వాత కప్పును ఇవ్వకుండా, తనతోనే అట్టి పెట్టుకుని విమర్శల పాలైన సంగతి తెలిసిందే. అలాగే విన్నర్లకు బహుకరించాల్సిన మెడల్స్ ను కూడా తన వెంటే తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. తాజాగా దీనిపై ఏసీసీ మీటింగ్ దుబాయ్ లో జరిగింది. ఈ సమావేశం వాడివేడిగా జరిగిందని తెలుస్తోంది. ఈ సమావేశానికి నఖ్వీతోపాటు బీసీసీఐ తరపున ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, మాజీ కోశాధికారి ఆశీష్ హాజరయ్యారు. ఇక ఈ మీటింగ్ లో ట్రోఫీకి సంబంధించిన విషయాలు తప్ప, మిగతా విషయాలపై నఖ్వీ మాట్లాడినట్లు తెలుస్తోంది. నిజానికి ఆసియాకప్ భారత్ గెలుపొందిన విషయాన్ని కూడా తను గుర్తించడానికి సిద్ధంగా లేడని అతని ప్రవర్తన బట్టి తెలుస్తోందని బోర్డు వర్గాలు తెలిపాయి.ఇక ఈ మీటింగ్ లో ఆసియాకప్పు ను తిరిగి ఏసీసీ ఆఫీస్ కు తీసుకు రావాలని, అలాగే విజేతలకు బహుకరించే మెడళ్లను కూడా ఇవ్వాలని నఖ్వీకి బీసీసీఐ అధికారులు చెప్పినట్లు సమాచారం. అక్కడి నుంచి ఇండియాకు సొంత ఖర్చులతో బోర్డు, తీసుకొస్తుందని ప్రతిపాదించగా, దానికి నఖ్వీ ఏలాంటి సమాధానం ఇవ్వలేదని సమచారం. దీనిపై ఆగ్రహానికి గురైన బోర్డు.. త్వరలో దుబాయ్ లోనే జరిగే సమావేశంలో నఖ్వీపై ఐసీసీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది. నిబంధలను విరుద్ధంగా విజేతలకు బహుకరించే కప్పు, మెడల్స్ ను తన చిత్తానికి వచ్చినట్లు వెంట తీసుకెళ్లడంపై బోర్డు గుర్రుగా ఉంది. నిజానికి పీసీబీ చీఫ్ గా వ్యవహరిస్తున్న నఖ్వీ.. పాకిస్తాన్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నాడు. అయితే అతని చేతి నుంచి కప్పును అందుకునేందుకు భారత జట్టు సిద్దంగా లేదని కథనాలు వెలువడ్డాయి. నఖ్వీ కూడా ఇండియాకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పలుసార్లు పోస్టులు పెట్టాడు. భారత వ్యతిరేక వైఖరిని బహాటంగానే ప్రదర్శించాడు. ఇక ఆదివారం ఫైనల్ మ్యాచ్ ముగిశాక గంట సేపటివరకు బహుమతి ప్రదానోత్సవం ఆలస్యమైంది. చివరకు ఇండియా కప్పు లేకుండానే స్వదేశానికి చేరుకుంది. ఇక నఖ్వీ వైఖరిని ఎండగట్టేందుకు తాజాగా అతనితో దుబాయ్ లో బోర్డు పెద్దలు సమావేశమైన లాజికల్ ఎండ్ కు సమావేశం రాలేదు. త్వరలోనే మరో మీటింగ్ ఈ విషయంలో జరగనుందని, సమస్యకు పరిష్కారం త్వరలోనే దక్కుతుందని తెలుస్తోంది. ఇక ఐసీసీ అనుమతితోనే ఈటోర్నీని నిర్వహించారు. తాజాగా నఖ్వీ ప్రవర్తనపై ఐసీసీ వద్దే తేల్చుకుంటామని బీసీసీఐ పట్టుదలగా ఉంది.ఆసియా క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఆసియా కప్ ట్రోఫీని తనతో తీసుకెళ్లిపోయి క్రికెట్ ప్రపంచాన్నిగ్భ్రాంతికి గురిచేశారు.ఫైనల్ గెలిచిన తర్వాత మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని అందుకోవడానికి టీమ్ ఇండియా నిరాకరించింది, ఆ తర్వాత ఆయన ట్రోఫీతో హోటల్‌కు వెళ్ళిపోయారు. నఖ్వి పాకిస్తాన్ ప్రభుత్వంలో మంత్రి కూడా, ఇప్పుడు అతను పతకాలు, ట్రోఫీ తిరిగి ఇచ్చే విషయంపై స్పందించారు. విచిత్రమైన షరతు పెట్టారు.క్రికెట్‌బజ్ ప్రకారం, మొహ్సిన్ నఖ్వీ టోర్నమెంట్ నిర్వాహకులతో మాట్లాడుతూ, టీమ్ ఇండియా తమ ట్రోఫీ, పతకాలను తీసుకోవచ్చని, అయితే ఇది ఒక కార్యక్రమం నిర్వహించినప్పుడే సాధ్యమవుతుందని, అందులో అతను స్వయంగా భారత జట్టుకు పతకాలు, ట్రోఫీలను బహుకరిస్తానని చెప్పారు. భారత్, పాకిస్థాన్ మధ్య చెడిన సంబంధాల కారణంగా, అలాంటి కార్యక్రమం జరిగే అవకాశం దాదాపు లేదు.ఆసియా కప్ ఫైనల్ గెలిచిన తర్వాత టీమ్ ఇండియా చాలాసేపు మైదానంలోనే కూర్చుంది. గంటన్నర పాటు ఎదురుచూడాల్సి వచ్చింది, చివరకు చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ తన పట్టుదలతో ఆసియా కప్ ట్రోఫీని తీసుకుని మైదానం నుంచి బయటకు వెళ్ళిపోయారు :అఅఎ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా అభ్యంతరం వ్యక్తం చేస్తూ మొహ్సిన్ నఖ్వీ పతకాలు, ట్రోఫీలను తనతో తీసుకెళ్ళడానికి ఎటువంటి అధికారం లేదని అన్నారు.దేవ్‌జిత్ సైకియా మాట్లాడుతూ,"పాకిస్తాన్ ప్రభుత్వంలో మంత్రి అయిన చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని అందుకోవడానికి మా జట్టు నిరాకరించింది. అందుకే మేము అతని చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోము. అంటే అతను ట్రోఫీస పతకాలను తనతో తీసుకెళ్తాడని కాదు. ఇది చాలా దురదృష్టకరం, క్రీడా స్ఫూర్తిని దెబ్బతీసేది."ఆసియా కప్ ఫైనల్ తర్వాత, మొహ్సిన్ నఖ్వీ తనతోపాటు ఆసియా కప్ ట్రోఫీని తీసుకెళ్లారు. అది ఇప్పటికీ ఆయన వద్దనే ఉంది. ఇప్పుడు ఆయన విధించే షరతులకు భారత్ అంగీకరించే అవకాశం లేనందున ఈ వివాదం మరికొన్ని రోజులు కొనసాగబోతోందని స్పష్టమవుతుది. ఆసియా కప్ ట్రోఫీ ఇప్పుడు భారతదేశానికి ఎలా తిరిగి వస్తుంది అంటే.. మోహ్సిన్ నఖ్వీ తన మొండితనాన్ని వదులుకుని, ఎటువంటి షరతులు లేకుండా భారత జట్టుకు ట్రోఫీ, పతకాలను అందజేస్తేనే. బీసీసీఐ అధికారికంగా, ఎఅఅకి ఫిర్యాదు చేస్తుంది.

## రాజకీయాలా? పీసీబీ పదవా? ఏదో ఒకటి తేల్చుకో.. నఖ్వీకి ఆఫ్రిది వార్నింగ్..!

ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ చేతిలో పాకిస్తాన్ దారుణంగా ఓటమిపాలైంది. ఈ టోర్నీలో వరుసగా మూడు మ్యాచుల్లో ఓటమిపాలైంది. దాంతో పాకిస్తాన్ క్రికెటర్లతో పాటు పీసీబీ చైర్మన్‌కు ఇబ్బందికరంగా మారింది. పీసీబీ చైర్మన్, హోంమంత్రి మొహ్సిన్ నఖ్వీ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా పీసీబీ చైర్మన్ నఖ్వీపై పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షాహిద్ విరుచుకుపడ్డాడు. క్రికెట్ బోర్డు.. రాజకీయాలు ఇందులో ఏదో ఒకదాన్ని ఎంచుకోవాలని సూచించాడు. 'మిస్టర్ నఖ్వీకి రిక్వెస్ట్ ఏంటంటే.. ఈ రెండు పదవులు కీలకమైనవి. సమాన సమయంతో పాటు శ్రద్ధ కూడా అవసరం. పీసీబీ వ్యవహారాలు హోంమంత్రిత్వశాఖకు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. స్వతంత్రంగా నిర్వహించాలి. కానీ పాకిస్తాన్ క్రికెట్ భవిష్యత్తుకు అవసరమైన దశ'గా పేర్కొన్నాడు. నఖ్వీ తనకు క్రికెట్ గురించి పెద్దగా తెలియదని పలుసార్లు అంగీకరించాడు. అయితే క్రికెట్‌కు సూక్ష్మ నైపుణ్యాలను అర్థం చేసుకునే సమర్థులైన సలహాదారులు అవసరమని.. నఖ్వీకి సలహాదారులపై మాత్రమే ఆధారపడి పీసీబీని నడపలేదని ఆఫ్రిది పేర్కొన్నాడు. పాకిస్తాన్ క్రికెట్‌కు పూర్తి సమయం, శ్రద్ధ వహించే వ్యక్తి అవసరమని.. లేకపోతే దాని భవిష్యత్తు మరింత చీకటిగా మారుతుందని అఫ్రిది వ్యాఖ్యానించాడు.ఇదిలా ఉండగా.. ఆసియా కప్ ఫైనల్ విజయం అనంతరం నఖ్వీ చేతుల మీదుగా ఆసియా కప్ ట్రోఫీని అందుకునేందుకు భారత జట్టు నిరాకరించింది. యూఏఈ, శ్రీలంక క్రికెట్ చీఫ్ నుంచి మాత్రమే ట్రోఫీని స్వీకరిస్తామని స్పష్టం చేసింది. అయితే, ఏసీసీ చైర్మన్ హోదాలో ఉన్న నఖ్వీ అందుకు నిరాకరించాడు. టీమిండియా ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించడంతో ట్రోఫీని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఎఅఅ) కార్యాలయానికి పంపాడు. అయినప్పటికీ, భారత జట్టు ట్రోఫీ లేకుండా సంబరాలు చేసుకుంది. ఈ చర్య పాకిస్తాన్ ప్రతిష్టను మరింత దిగజార్చింది. నఖ్వీ వ్యవహరించిన తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. వీలైనంత తర్వగా పీసీబీ చైర్మన్ పదవా? రాజకీయాలా ? అనే విషయంపై నఖ్వీ త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఆఫ్రిది సూచించాడు. రాజకీయాల్లో కొనసాగాలనుకుంటే పీసీబీ చైర్మన్ పదవిని వదులుకోవాలని.. పీసీబీలో కొనసాగాలనుకుంటే రాజకీయాలు, అధికార పదవులకు దూరంగా ఉండాలని సూచించాడు. క్రికెట్ పరిపాలన విషయంలో ఎలాంటి రాజీపడకూడదని.. నఖ్వీ ద్వంద్వ పాత్రల్లో కొనసాగడం వల్ల పాకిస్తాన్ క్రికెట్ మరింత పతనమవుతుందని హెచ్చరించాడు.




## ఐసీసీ వుమెన్స్ వరల్డ్ కప్.. భారత్-శ్రీలంక మ్యాచ్‌కు రికార్డు స్థాయిలో ప్రేక్షకులు..!

ఐసీసీ వన్డే వుమెన్స్ వరల్డ్ కప్‌కు భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. భారత్-శ్రీలంక మధ్య మంగళవారం తొలి మ్యాచ్ జరిగింది. ఈ ప్రారంభ మ్యాచ్‌ను చూసేందుకు దాదాపు 23వేల మంది ప్రేక్షకులు స్టేడియానికి వచ్చారు. ఇది ఐసీసీ మహిళల టోర్నమెంట్ గ్రూప్ దశ మ్యాచ్‌లో రికార్డు కావడం విశేషం. మంగళవారం జరిగిన మ్యాచ్‌ను 22,843 మంది ప్రేక్షకులు ప్రత్యక్షంగా వీక్షించారు. గతేడాది దుబాయిలో జరిగిన వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్‌కు 15,935 మంది ప్రేక్షకులు హాజరయ్యారు. తాజాగా ఐసీసీ వుమెన్స్ ప్రపంచ కప్ ప్రారంభ మ్యాచ్ 22,843 మంది హాజరయ్యారని.. ఇది ఐసీసీ వుమెన్స్ టోర్నమెంట్‌లో గ్రూప్ దశ మ్యాచ్‌లో రికార్డని ఐసీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. తొలి మ్యాచ్‌లో భారత జట్టు శ్రీలంకపై 59 పరుగుల తేడాతో గెలిచి ఈ టోర్నీ గ్రాండ్‌గా ప్రారంభించింది.దీప్తి శర్మ ఆల్ రౌండ్ ప్రదర్శనతో భారత మహిళా జట్టు వన్డే ప్రపంచ కప్ తొలి మ్యాచ్‌లో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో శ్రీలంకను 59 పరుగుల తేడాతో ఓడించింది. దీప్తి, అమంజోత్ కౌర్ అర్ధ సెంచరీలతో కదం తొక్కారు. దాంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు 47 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 269 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన శ్రీలంక 45.4 ఓవర్లలో 211 పరుగులకు ఆలౌట్ అయింది. దీప్తి బ్యాట్‌తో పాటు బంతితో అద్భుతంగా రాణించింది. మూడు వికెట్లు పడగొట్టింది. శ్రీలంక తరఫున 43 పరుగులతో చమరి అటపట్టు టాప్ స్కోరర్‌గా నిలిచింది. నీలాక్షి డిసిల్వా 35, హర్షిత సమరవిక్రమ 29, అచ్చిని కులసూర్య 17 పరుగులు చేశారు. దీప్తి మూడు వికెట్ల పడగొట్టగా.. స్నేహ రాణా, శ్రీ చరణి చెరో రెండు వికెట్లు తీశారు. క్రాంతి గౌడ్, అమంజోత్ కౌర్, ప్రతీకా రావల్‌కు చెరో వికెట్ దక్కింది.




## ఆసియా కప్ ట్రోఫీ వివాదం.. బీసీసీఐకి క్షమాపణలు చెప్పిన పీసీబీ ఛైర్మన్ నఖ్వీ..!



పాక్ క్రికెట్ బోర్డు చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ భారత క్రికెట్ బోర్డుకు క్షమాపణలు చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ తర్వాత జరిగిన పరిణామాలకు క్షమాపణలు చెప్పినట్లుగా ఇండియా టుడే కథనం ప్రచురించింది. మంగళవారం జరిగిన ఏసీసీ సమావేశంలో నఖ్వీ క్షమాపణలు చెప్పాడంటూ విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై టీమిండియా విజయం సాధించిన విషయం తెలిసిందే. ఏసీసీ చైర్మన్‌గా ఉన్న పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీ, పతకాలు అందుకునేందుకు భారత జట్టు నిరాకరించింది. ఆ తర్వాత టీమిండియా కప్‌ను లేకుండానే సంబురాలు చేసుకుంది. ఆ తర్వాత కప్‌ను నఖ్వీ మైదానం నుంచి బయటకు తీసుకువెళ్లాలని ఏసీసీ అధికారులను ఆదేశించారు.మంగళవారం జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో ఆసియా కప్ ట్రోఫీ వివాదంలో మొహ్సిన్ నఖ్వీ వ్యవహరించిన తీరుపై బీసీసీఐ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసింది. సమావేశానికి హాజరైన బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రోఫీ ఏసీసీ ఆస్తి, పీసీబీ చీఫ్ ఆస్తి కాదని స్పష్టం చేశారు. ట్రోఫీ, పతకాలు హోటల్ గదికి తీసుకువెళ్లే అధికారం నఖ్వీకి లేదని గుర్తు చేశారు. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా జట్టుకు ట్రోఫీని సరైన పద్ధతిలో అప్పగించాలని, తక్షణమే ఏసీసీ సంరక్షణలో ఉండాలని బీసీసీఐ డిమాండ్ చేస్తోందని శుక్లా స్పష్టం చేశారు. అయితే, బీసీసీఐకి క్షమాపణలు చెప్పినప్పటికీ భారత క్రికెట్ జట్టుకు ట్రోఫీని తిరిగి ఇవ్వడానికి నఖ్వీ నిరాకరించాడు. భారత్‌కు ట్రోఫీ కావాలంటే, సూర్యకుమార్ యాదవ్‌ను ఏసీసీ కార్యాలయంలో వ్యక్తిగతంగా పంపాలని నఖ్వీ సూచించారు. ఫైనల్ రోజున నఖ్వీ నుంచి ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించినప్పుడు.. మళ్లీ భారత జట్టు కెప్టెన్ మళ్లీ ఎందుకు దుబాయికి వస్తాడని బీసీసీఐ బీసీసీఐ బదులిచ్చింది.

## టీ20 వరల్డ్‌కప్ చెక్కులు బౌన్స్ అయ్యాయి..

### పాక్ బొక్కలు బయటపెట్టిన మాజీ స్పిన్నర్ అజ్మల్..!




పాకిస్తాన్‌లో క్రికెట్ నిర్వహణ, పాలన తీరును ఆ దేశ మాజీ స్పిన్నర్ సయీద్ అజ్మల్ బయటపెట్టాడు. 2009 టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత అప్పటి ప్రధానమంత్రి ప్లేయర్స్‌కు ఇచ్చిన హామీ నెరవేరలేదని వెల్లడించాడు. సయీద్ అజ్మల్ వెల్లడి కేవలం వ్యక్తిగత అనుభవం కాదు.. యావత్ పాకిస్తాన్ క్రికెట్ వ్యవస్థ బలహీనతను ప్రతిబింబిస్తున్నది. ప్రపంచ చాంపియన్ జట్టుకు ఇస్తామని ప్రకటించిన ప్రోత్సాహకాలను నేటికీ చెల్లించలేదు. మిగతా దేశాలు మాత్రం కోట్లాది రూపాయల ప్రోత్సాహకాలు ఇస్తూ ఆటగాళ్లను ప్రోత్సహిస్తున్నాయి. యూనిస్ ఖాన్ నాయకత్వంలో పాకిస్తాన్ 2009లో ఇంగ్లండ్‌లోని లార్డ్స్‌లో శ్రీలంకను ఓడించి టైటిల్ గెలుచుకుంది. ఇది పాకిస్తాన్ క్రికెట్‌కు ఒక చారిత్రాత్మక క్షణం.అయితే, ప్రపంచకప్ గెలిచిన సందర్భంలో ఆటగాళ్లకు లభించి గుర్తింపు.. ప్రకటించిన ప్రోత్సాహకాలన్నీ బూటకమేనని మాజీ స్పిన్నర్ వెల్లడించారు. ప్రపంచ కప్ గెలిచిన తర్వాత పాకిస్తాన్‌కు తిరిగి వచ్చిన సందర్భంగా తమకు పెద్దతగా బహుమతులు ఏమీ ఇవ్వలేదని.. ఆ సమయంలో శ్రీలంక పర్యటనకు వెళ్లామని.. ఈ సమయంలో ప్రధానమంత్రి పిలిచి ప్రతి ఆటగాడికి రూ.25లక్షల చెక్కును ఇచ్చారన్నారు. ఆ రోజుల్లో అది చాలా పెద్ద మొత్తం కావడంతో సంతోషించామని.. కానీ ఆ చెక్కును మార్చుకునేందుకు బ్యాంకుకు వెళ్తే అది బౌన్స్ అయ్యిందని వెల్లడించాడు. ఇది ఆటగాళ్లకు షాక్‌లాంటిదని తెలిపాడు. ప్రభుత్వం ఇచ్చిన చెక్కు బౌన్స్ అవుతుందని తాను నమ్మలేకపోయానని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్లేయర్స్ పీసీబీ సహాయం కోరినా ఎలాంటి సహాయం అందలేదని అజ్మల్ ఆరోపించాడు.తాము ప్రపంచకప్ గెలిచినందుకు ఐసీసీ వచ్చిన ప్రైజ్‌మనీ మాత్రమే అందిందని చెప్పాడు. అజ్మల్ వ్యాఖ్యలు పాక్ క్రికెట్ పరిపాలన పనితీరు, ప్రభుత్వ నిబద్ధతపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ ఏడాది యూఏఈ వేదికగా జరిగిన ఆసియా కప్‌లో గెలిచిన భారత జట్టుకు బీసీసీఐ ఇటీవల రూ.21కోట్ల ప్రోత్సాహక బహుమతి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే అజ్మల్ ఈ విషయాన్ని బయటపెట్టాడు. ఆటగాళ్లతో పాటు సహాయక సిబ్బందికి ప్రోత్సాహకం బీసీసీఐ ఇవ్వనున్నది. దుబాయిలో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్తాన్‌ను ఓడించి భారత జట్టు ఆసియా కప్‌ను నెగ్గింది. ఈ మ్యాచ్‌లో తెలుగు కుర్రాడు తిలక్ వర్మ 69 పరుగులతో నాటౌట్‌గా అద్భుత ఇన్నింగ్స్ ఆడి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. జట్టు ఒక దశలో 20 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి క్లిష్ట పరిస్థితిలో ఉండగా.. 147 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో కీలక పాత్ర పోషించాడు.

### టీమిండియా ప్రాక్టీస్ సెషన్‌కు ఆ ముగ్గురు ఆటగాళ్లు దూరం.. ఎందుకంటే?

ఆసియా కప్ 2025 టోర్నీలో విజేతగా నిలిచిన టీమిండియా నాలుగు రోజుల వ్యవధిలోనే వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్‌కు సిద్ధమైంది. నుంచి అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌లో బరిలోకి దిగనుంది. ఇప్పటికే ఈ మ్యాచ్ కోసం అహ్మదాబాద్ చేరిన భారత జట్టు ప్రాక్టీస్ కూడా ప్రారంభించింది. ఈ ఇంటెన్స్ ప్రాక్టీస్ సెషన్‌కు టీమిండియా స్టార్ ఆటగాళ్లు అయిన జస్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ దూరంగా ఉన్నారు.ఆసియా కప్ 2025 ఫైనల్ ఆడిన ఈ ముగ్గురు ఆటగాళ్లు.. అలసటను తొలగించుకునేందుకు ఈ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదని తెలుస్తోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు ఇతర ఆటగాళ్లంతా ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నారు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఈ ప్రాక్టీస్ సెషన్‌ను పర్యవేక్షించాడు. మూడు గంటల పాటు సాగిన ఈ ప్రాక్టీస్ సెషన్ లైట్ వార్మప్‌తో మొదలైంది.బుమ్రా బౌలింగ్‌తో టీమిండియాకు నష్టమే: మహమ్మద్ కైఫ్బుమ్రా బౌలింగ్‌తో టీమిండియాకు నష్టమే: మహమ్మద్ కైఫ్ఆ తర్వాత ఫీల్డింగ్ ప్రాక్టీస్‌తో పాటు నెట్స్‌లో ఆటగాళు బ్యాటింగ్, బౌలింగ్ సాధన చేశారు. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ నెట్స్‌లో స్పిన్నర్లతో పాటు ఫాస్ట్ బౌలర్లను ఎదుర్కొన్నారు. మిడిలార్డర్ బ్యాటర్లు సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్ భారీ షాట్లు సాధన చేశారు. గిల్.. పేస్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు.మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ సుదీర్ఘ స్పెల్స్ బౌలింగ్ చేశారు. ఈ ఇద్దరూ ఆటగాళ్లు భారత్-ఏ తరఫున.. ఆస్ట్రేలియా-ఏతో టెస్ట్ సిరీస్ ఆడారు. బౌలింగ్ రిథమ్‌ను అందుకునేందుకు శ్రమించారు. గంభీర్.. ఈ మ్యాచ్‌కు సంబంధించిన పిచ్‌ను పలుమార్లు పరిశీలించాడు. పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు టీమ్ కాంబినేషన్‌ను ఎంపిక చేయడంపై గంభీర్ ఫోకస్ పెట్టాడు.

# ఉలవల వలన కలిగే ప్రయోజనాలతో మీ ఆరోగ్యం రేసుగుర్రం



ఉలవలు.. మనకు ఎన్నో పోషకాలను ఇచ్చే, మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేసే గింజ ధాన్యాలలో ఉలవలు ఒకటి. ఉలవలలో ఉండే ప్రయోజనాలు మరే ఆహార పదార్థాలలోను ఉండవు అంటే నమ్మి తీరాల్సిందే. అయితే ఉలవలు మనకు ఇచ్చే ఆరోగ్య ప్రయోజనాలను చూడండి.ఉలవలతో ఆరోగ్యంఉలవలు రుచికే కాదు ఆరోగ్యానికి చాలా మంచిది. ఉలవల్లో ఫైబర్, ప్రోటీన్ ఎక్కువగా ఉంటాయి.ఉలవల్లో ప్రోటీన్, ఐరన్, కాల్షియం, ఫాస్ఫరస్, పీచుపదార్థం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఉలవల్లో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఊబకాయం సమస్య ఉన్నవారు ఉలవలను ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచిది.చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుందిఅయితే వీరు ఉలవలను ఎలా ఆహారంలో చేర్చుకోవాలి అంటే ఉలవలను ఉడకబెట్టిన నీటిని చారుగా కాచి, ఉలవచారుని తీసుకుంటే చాలా మంచిది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది. దీంతో క్రమ క్రమంగా ఊబకాయానికి చెక్ పెట్టవచ్చు. లావుగా ఉన్నవాళ్ళు బ్రేక్ ఫాస్ట్ లో ఉలవ పచ్చడి చేసుకొనే తింటే సన్నబడిపోతారు. ఉలవ పచ్చడి తినే వారు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే మరింత రిజల్ట్ కనిపిస్తుంది.రక్త హీనతకు ఉలవలు బెస్ట్క్రమం తప్పకుండా పీరియడ్స్ రాని మహిళలలు ఎనిమిది గంటలు నానబెట్టిన ఉలవలు తినడం వలన ఆ సమస్యకు చెక్ పెట్టవచ్చు. ఉలవలు తీసుకునే సమయాల్లో మంచి నీరు ఎక్కువగా తాగాలి. రక్తహీనతతో బాధపడేవారు తొందరగా అలసటకు గురవుతారు.ఎప్పుడు నీరసంగా ఉంటారు మామూలు ఆహారంతో సరైన పోషకాలు అందక ఎప్పుడూ బలహీనంగా కనబడుతుంటారు. వారిలో చూపు మందగిస్తుంది ,జ్ఞాపక శక్తి కోల్పోతారు. ఇలాంటివారికి మంచి ఆహారం ఉలవలు అని చెప్పొచ్చు.తాటి ముంజలు తింటే భలే ఆరోగ్య ప్రయోజనాలు.. అసలే వదిలిపెట్టరు!ఈ సమస్యలకు ఉలవలతో చెక్ఉలవలు మన శరీరానికి కావాల్సిన శక్తిని ఇస్తాయి. ఉలవలు రక్త నాళాలలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ని కరిగించడంలో సహాయపడతాయి.ఉలవలు జీర్ణ శక్తిని మెరుగుపరుస్తాయి. ఆకలిని పెంచుతాయి.ఉలవలు కఫాన్ని తగ్గిస్తాయి. చర్మ సమస్యల నివారణలో, కీళ్ళ నొప్పుల నివారణలో బాగా పని చేస్తాయి.

# జ్ఞాపకశక్తి మందగిస్తుందా.. అయితే మెదడును షార్ప్‌గా ఉంచే ట్రిక్స్ ఇవిగో!

మన రోజువారీ జీవనశైలి, ఆహారం, ఒత్తిడి, శారీరక శ్రమలతో మానసిక సామర్థ్యం ప్రభావితమవుతుంది. కొన్నిసార్లు మతిమరపు సమస్యలు, సాధారణంగా గందరగోళం, ఏదైనా గుర్తు పట్టలేకపోవడం, ఏదైనా పని మరిచిపోవడం అనేవి సాధారణమే. కానీ దీర్ఘకాలికంగా జ్ఞాపకశక్తి మందగిస్తే, అది ఆందోళనకరమైన విషయం కావచ్చు. అయితే, సరైన ఆహారం, వ్యాయామం, మానసిక శ్రమ, జీవనశైలి మార్పులు ద్వారా మెదడును ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. మెదడుకు సరైన ఆహారం అందించాలి శరీరానికి, ముఖ్యంగా మెదడుకు అవసరమైన పోషకాలు అందకపోతే జ్ఞాపకశక్తి మందగించవచ్చు. అందుకే, పోషకాహారం తీసుకోవడం అనేది అత్యంత కీలకం. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంగా చేపలు, అవిసె గింజలు, వాల్‌నట్స్ తినడం మెదడుకు మేలు చేస్తాయి. యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే బెర్రీ పండ్లు, గ్రీన్ టీ, క్యారెట్, బీట్‌రూట్ లాంటి ఆహారాలు మెదడును ఉత్తేజితం చేస్తాయి. పెరుగును తినడం వల్ల దానిలోని ప్రొబయాటిక్స్ ఉండటం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. డార్క్ చాక్లెట్ కూడా జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఇది మెదడుకు కావాల్సిన యాంటీఆక్సిడెంట్లు అందిస్తుంది. అంతే కాకుండా సపోటా, యాపిల్, అవకాడో, స్పినచ్ వంటి ఆహార పదార్థాలు మెదడును శక్తివంతంగా ఉంచుతాయి. వ్యాయామం ఢ ధ్యానం చేయడం శారీరక శ్రమ లేకపోతే మెదడు నెమ్మదించిపోతుంది. కాబట్టి వ్యాయామాన్ని నిత్యక్రియగా చేసుకోవాలి. నడక, జాగింగ్, యోగా వల్ల రక్త ప్రసరణను మెరుగుపరిచి మెదడుకు ఆక్సిజన్‌ను సరఫరా చేస్తాయి. ధ్యానం ఢ ప్రాణాయామం చేస్తే ఒత్తిడిని తగ్గించడంతో పాటు మెదడును ప్రశాంతంగా ఉంచుతాయి. శరీర ధృఢత్వాన్ని పెంచే వ్యాయామాలైన స్ట్రెచింగ్, స్విమ్మింగ్, డాన్స్ వంటి శారీరక శ్రమలు మెదడు కణాలను ఉత్తేజితం చేస్తాయి. మెదడును శక్తివంతంగా ఉంచే అలవాట్లు క్రాస్‌వర్డ్స్, పజిల్స్, సుదోకు వంటి అలవాట్లు పెంచుకోండి. ఇది మెదడు చురుకుగా ఉండటానికి సహాయపడతాయి. పుస్తకాలు చదవడం వల్ల జ్ఞాపకశక్తిని పెంచుతుంది . కొత్త భాష లేదా నైపుణ్యాన్ని అభ్యాసం చేయడం వల్ల మెదడు వినాశనాన్ని నివారించడంలో సహాయపడుతుంది. చిత్రలేఖనం, సంగీతం, క్రియేటివ్ ఆర్ట్స్ మీ మెదడు ఉత్తేజితంగా ఉండేందుకు సహాయపడతాయి. ఒత్తిడిని నియంత్రించుకోవడానికి ప్రయత్నించండి. రోజుకు 7-8 గంటలు నిద్రపోవడం ద్వారా మెదడు విశ్రాంతి తీసుకుంటుంది. అధిక బరువు మెదడు పనితీరును దెబ్బతీస్తుంది. పాజిటివ్‌గా ఉండడం అలవాటు చేసుకోండి. ఇది సంతోషంగా ఉండే వ్యక్తుల మెదడు చురుకుగా పనిచేస్తుంది. ంశ్రీబనీ ఖీవజీట ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా? ఇంటి చిట్కాలు బాదం ఢ గుడ్డు తీసుకోండి. రోజూ 5-6 బాదం తినడం మెదడు చురుకుగా ఉండేందుకు సహాయపడుతుంది. అదే విధంగా మెంతులు ఢ జీలకర్ర నీళ్లు తాగడం అలవాటు చేసుకోండి. ఇవి మెదడుకు అవసరమైన పోషకాలను అందిస్తాయి. తులసి, అశ్వగంధ, బ్రాహ్మి వంటివి తీసుకోండి. ఇవి మెదడు శక్తిని పెంచే సహజమైన ఆయుర్వేద మూలికలుగా పనిచేస్తాయి. జ్ఞాపకశక్తి మందగించకుండా ఉండాలంటే, సరైన ఆహారం, వ్యాయామం, నిద్ర, మెదడుకు మానసిక శ్రమ ఇవన్నీ సమతుల్యంగా ఉండాలి. మన మెదడును ఉపయోగంలో ఉంచే ప్రయత్నం చేయాలి. జీవితంలో చిన్న మార్పులతో మెదడు సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం ద్వారా మెదడు చురుకుగా ఉండేలా చూసుకోవచ్చు.





# ఎక్కువసేపు కూర్చోంటున్నారా? అయితే ఈ డేంజర్ జబ్బులను ఆహ్వానించినట్లే!

నేటి ఆధునిక జీవనశైలిలో కూర్చోవడం సర్వ సాధారణమైపోయింది. మనం ఆఫీస్‌లో పని చేయడానికి, బస్సులో ప్రయాణం చేయడానికి, విశ్రాంతి తీసుకోవడానికి, వినోదం కోసం ఇలా అన్నింటికి కూర్చుండిపోతున్నాం. వ్యాయాయం, నడక తగ్గిపోయింది. కానీ మీరు ఎక్కువసేపు కూర్చుంటే ఆరోగ్యం ప్రమాదంలో పడుతుంది. లేనిపోని ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటున్నాం. తాజాగా అధ్యయనాల్లో ఊహించని విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇది మన ఆరోగ్యాన్ని ఎలా దెబ్బతీస్తుందో తెలుసుకుందాం.. కూర్చోవడం గుండెకు శత్రువు! ఎక్కువసేపు కూర్చోవడం వల్ల మీ రక్త ప్రసరణ మందగిస్తుంది, రక్త నాళాలు గట్టిపడతాయి , గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. వ్యాయామం చేయకపోవడం , ఎక్కువసేపు కూర్చోవడం వల్ల రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి, ఇది గుండె జబ్బులకు మరో కారణం. మధుమేహం వ్యాధికి ఆహ్వానం ఎక్కువసేపు కూర్చోవడం వల్ల మీ శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించలేకపోతుంది, ఇది మధుమేహం (టైప్ 2 డయాబెటిస్) వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. వ్యాయామం చేయకపోవడం , ఎక్కువసేపు కూర్చోవడం వల్ల బరువు పెరుగుతారు, ఇది కూడా మధుమేహానికి దారితీస్తుంది. బరువు పెరగడానికి రహదారి ఎక్కువసేపు కూర్చోవడం వల్ల మీరు తక్కువ కేలరీలు బర్న్ చేస్తారు, ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది. వ్యాయామం చేయకపోవడం, ఎక్కువసేపు కూర్చోవడం వల్ల మీ జీవక్రియ మందగిస్తుంది, ఇది కూడా బరువు పెరగడానికి కారణమవుతుంది. ఊబకాయం అనేక ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది, కాబట్టి బరువును అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. వెన్ను నొప్పి, మెడ నొప్పి ఎక్కువసేపు కూర్చోవడం వల్ల మీ వెన్ను , మెడపై ఒత్తిడి పెరుగుతుంది, ఇది వెన్ను నొప్పి, మెడ నొప్పికి దారితీస్తుంది. తప్పు భంగిమలో కూర్చోవడం వల్ల ఈ సమస్యలు మరింత తీవ్రమవుతాయి. సరైన భంగిమలో కూర్చోవడం , క్రమం తప్పకుండా లేచి తిరగడం వెన్ను నొప్పి , మెడ నొప్పిని నివారించడంలో సహాయపడుతుంది.తాజా అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెలుగులోకి! క్యాన్సర్ కారకం కావచ్చు. కొన్ని అధ్యయనాలు ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం పెరుగుతుందని సూచిస్తున్నాయి, ముఖ్యంగా పెద్దప్రేగు క్యాన్సర్ , ఎండోమెట్రియల్ క్యాన్సర్. దీనికి ఖచ్చితమైన కారణం ఇంకా తెలియకపోయినా, ఎక్కువసేపు కూర్చోవడం వల్ల శరీరంపై అనేక ప్రతికూల ప్రభావాలు ఉంటాయని భావిస్తున్నారు, ఇది క్యాన్సర్ అభివృద్ధికి దోహదం చేస్తుంది. మానసిక ఆరోగ్యంపై దెబ్బ ఎక్కువసేపు కూర్చోవడం వల్ల మీ మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. వ్యాయామం చేయకపోవడం , ఎక్కువసేపు కూర్చోవడం వల్ల ఒత్తిడి, ఆందోళన పెరుగుతాయి. శారీరక శ్రమ లేకపోవడం వల్ల మెదడులో సెరోటోనిన్ వంటి రసాయనాల ఉత్పత్తి తగ్గుతుంది, తద్వారా మతిస్థితిని తగ్గుతుంది. కూర్చోవడం తగ్గించడానికి మార్గం లేదా? ఎక్కువసేపు కూర్చోవడం వల్ల వచ్చే ప్రమాదాల గురించి తెలుసుకున్న తర్వాత, కూర్చోవడం తగ్గించడానికి కొన్ని మార్గాలను చూడటం ముఖ్యం. మీరు ఎక్కువసేపు కూర్చోవలసి వస్తే, ప్రతి 30 నిమిషాలకు ఒకసారి లేచి నిలబడండి, కొన్ని నిమిషాలు నడవండి లేదా సాగదీయడం చేయండి. వీలైతే, నిలబడి పనిచేయడానికి ప్రయత్నించండి. మీరు స్టాండింగ్ డెస్క్ ఉపయోగించవచ్చు లేదా మీ ల్యాప్‌టాప్‌ను ఎత్తుగా ఉంచి నిలబడి పనిచేయవచ్చు. ప్రయాణం చేయడానికి కారు లేదా బస్సుకు బదులుగా నడవడం లేదా సైకిల్ తొక్కడం ఎంచుకోండి. లిఫ్ట్ లేదా ఎస్కలేటర్ ఉపయోగించకుండా మెట్లు ఎక్కడానికి ప్రయత్నించండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల ఎక్కువసేపు కూర్చోవడం వల్ల వచ్చే అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. రోజుకు కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడానికి ప్రయత్నించండి.






# కూల్ డ్రింక్స్‌తో నోటి క్యాన్సర్ ముప్పు.. తాజా అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెలుగులోకి!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు పెద్దలు. కానీ నేటి ఆధునిక జీవనశైలిలో ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయి. ముఖ్యంగా యువతరం కూల్ డ్రింక్స్, స్వీట్ డ్రింక్స్ అంటూ తీపి పానీయాలకు బానిసలవుతున్నారు. వీటివల్ల కలిగే అనర్థాల గురించి తెలిసినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. తాజాగా జరిగిన ఒక అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. రోజుకు ఒక్క తీపి పానీయం తాగే మహిళలకు నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఐదు రెట్లు ఎక్కువ అని తేలింది! నోటి కుహరంలో ఏర్పడే క్యాన్సర్ మహిళల్లో వేగంగా పెరుగుతోందని వాషింగ్టన్ విశ్వవిద్యాలయం నిర్వహించిన తాజా అధ్యయనంలో వెల్లడైంది. ముఖ్యంగా పొగత్రాగని, మద్యం సేవించని యువతుల్లో ఈ క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు కావడం వైద్య నిపుణులను సైతం ఆందోళనకు గురిచేస్తోంది. దీనికి ప్రధాన కారణం ఆహారపు అలవాట్లేనని పరిశోధకులు చెబుతున్నారు. జమా ఓటోలారిన్జాలజీ-హెడ్ అండ్ నెక్ సర్జరీ జర్నల్‌లో ప్రచురించబడిన ఈ అధ్యయనం ప్రకారం, తీపి పానీయాలకు పెద్దపేగు , జీర్ణశయాంతర క్యాన్సర్‌లతో సంబంధం ఉందని తెలిపింది. కానీ, తల, మెదడు క్యాన్సర్‌లతో వాటి సంబంధంపై ఇప్పటివరకు పెద్దగా పరిశోధనలు జరగలేదు. ఈ నేపథ్యంలో వాషింగ్టన్ విశ్వవిద్యాలయం చేసిన ఈ అధ్యయనం ఎన్నో ఆసక్తికర



విషయాలను వెల్లడించింది. అయితే "నోటి కుహర క్యాన్సర్.. రొమ్ము , పెద్దపేగు క్యాన్సర్ కంటే తక్కువ . ప్రతి సంవత్సరం 100,000 మందికి 4-4.3 కేసులు నమోదవుతున్నాయి. అయితే, పొగత్రాగని, మద్యం సేవించని మహిళల్లో నోటి కుహర క్యాన్సర్ కేసులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది" అని అధ్యయన ప్రధాన రచయిత , వాషింగ్టన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్ యొక్క ఓటోలారిన్జాలజీ హెడ్ అండ్ నెక్ సర్జరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బ్రిటనీ బార్బర్ పేర్కొన్నారు. తీపి పదార్థాలు నేరుగా క్యాన్సర్‌కు కారణం కానప్పటికీ, వాటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఊబకాయం వస్తుంది. ఊబకాయం అనేక రకాల క్యాన్సర్లకు ముఖ్యంగా నోటి క్యాన్సర్‌కు ప్రధాన ప్రమాద కారకం అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు, తీపి పానీయాలు ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో మంట, డయాబెటిస్ వంటి ఇతర ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఇవి కూడా క్యాన్సర్‌కు కారణమయ్యేవే అని చెబుతున్నారు. ఈ ఆకులు దొరికితే ఆహారంలో చేర్చుకోండి!" నోటి క్యాన్సర్ అంటే ఏమిటి? నోటి క్యాన్సర్ మీ నోటి లోపల ఏర్పడుతుంది. ఇది పెదవులు, చిగుళ్ళు, నాలుక, బుగ్గలు, నోటి పైకప్పు లేదా నోటి దిగువ భాగంలో ఎక్కడైనా సంభవించవచ్చు. సాధారణంగా నోటిలో వచ్చే సమస్యల్లాగే ఇది కూడా మొదలవుతుంది. తెల్లటి మచ్చలు లేదా రక్తస్రావం అయ్యే పుండ్లు వంటివి కనిపిస్తాయి. కానీ సాధారణ సమస్యలకు, క్యాన్సర్‌కు మధ్య తేడా ఏమిటంటే, ఈ మార్పులు రెండు వారాల్లో తగ్గవు. చికిత్స చేయకుండా వదిలేస్తే, నోటి క్యాన్సర్ మీ నోరు , గొంతు నుండి తల , మెడలోని ఇతర భాగాలకు వ్యాపిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, నోటి కుహర క్యాన్సర్ నిర్ధారణ అయిన ఐదేళ్ల తర్వాత 63 శాతం మంది మాత్రమే జీవించి ఉన్నారు. అందుకే, నోటి క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం చాలా ముఖ్యం. నోటి క్యాన్సర్ సంకేతాలు, లక్షణాలు: నోటి క్యాన్సర్‌కు సంబంధించిన అనేక సంకేతాలు , లక్షణాలు సాధారణ సమస్యలు లేదా నోటిలో వచ్చే మార్పులుగా పొరబడే అవకాశం ఉంది.పెదవిపై లేదా నోటి లోపల పుండ్లు సులభంగా రక్తస్రావం అవుతాయి, రెండు వారాల్లో నయం కావు. నోటిలో కారణం లేకుండా రక్తస్రావం అవడం. ముఖం , మెడపై లేదా నోటిలో తిమ్మిరి, నొప్పి లేదా సున్నితత్వం కనిపించడం. నమలడం లేదా మింగడం, మాట్లాడటం లేదా దవడ లేదా నాలుకను కదిలించడంలో ఇబ్బంది. కారణం లేకుండా బరువు తగ్గడం. దీర్ఘకాలిక దుర్వాసన రావడం వంటి లక్షణాలు కన్పించవచ్చు. కాబట్టి, వీటిని తేలికగా తీసుకోకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది. " అనారోగ్యాల పాలు చేస్తున్న తీపి పానీయాలు తాగడం తగ్గించండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. నోటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. నోటిలో ఎలాంటి మార్పులు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించండి. ముందు జాగ్రత్తలు తీసుకుంటే, నోటి క్యాన్సర్ ముప్పును నివారించవచ్చు.




# తులసి కుమారి ముద్దులకు కత్తెర పడిందట..!



బాలీవుడ్ ప్రేక్షకులు ప్రస్తుతం ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో 'సన్నీ సంస్కారికి తులసీ కుమారి' సినిమా ఒకటి అనే విషయం తెల్సిందే. ఈ సినిమాలో యంగ్ హీరో వరుణ్ ధావన్ నటించాడు. హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటించింది. వీరిద్దరి కాంబోలో రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ సినిమాను దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. మరికొన్ని గంటల్లో విడుదల కాబోతున్న ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ నుంచి క్లియరెన్స్ వచ్చింది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ యూ/ఎ సర్టిఫికెట్ ఇచ్చిందట, కానీ 13+ వయసు కండీషన్ పెట్టిందని తెలుస్తోంది. అంటే ఈ సినిమాలో ఒక మోస్తరు రొమాన్స్‌ను ప్రేక్షకులు చూడబోతున్నారు. అయితే బాలీవుడ్ మీడియాలో ఈ సినిమా యొక్క సెన్సార్ కట్స్ గురించి ప్రముఖంగా చర్చ జరుగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నారు.సన్నీ సంస్కారికి తులసీ కుమారి మూవీకి యూ/ఎ సర్టిఫికెట్‌బాలీవుడ్‌కి చెందిన సోషల్ మీడియా పేజీల్లో సన్నీ సంస్కారి తులసీ కుమారి సినిమాకు సెన్సార్ బోర్డ్ మొత్తం చూసిన తర్వాత ఎ సర్టిఫికెట్ ఆఫర్ చేయడం జరిగిందట. అయితే ఫ్యామిలీ ఆడియన్స్‌ను దృష్టిలో పెట్టుకుని సినిమాకు యూ/ఎ సర్టిఫికెట్ కావాలని మేకర్స్ విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. దాంతో సెన్సార్ బోర్డ్ పలు కట్స్ చెప్పి, పలు డైలాగ్స్‌కి కత్తెర వేసి, కొన్ని సీన్స్‌ను ట్రిమ్ చేయడం ద్వారా యూ/ఎ ఇచ్చిందని తెలుస్తోంది. ముఖ్యంగా ముద్దు సీన్స్ ఏకంగా 60% కట్ చేశారని తెలుస్తోంది. లెంగ్తీ ముద్దు సీన్స్‌తో పాటు, కాస్త రొమాంటిక్ యాంగిల్ కెమెరా ఫోజ్‌లు సైతం ఉన్నాట. వాటిని కాస్త జూమ్ ఇన్ చేయడం ద్వారా, కొన్ని షాట్స్‌ను ట్రిమ్ చేయడం ద్వారా సెన్సార్ బోర్డ్ కండీషన్‌తో యూ/ఎ కి ఓకే చెప్పిందని అంటున్నారు. అవన్నీ ముద్దులు ఉండి ఉంటే యూత్ ఆడియన్స్‌కి తులసీ కుమారి విశ్వరూపం చూపించేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది జాన్వీ కపూర్ ఈ సినిమాలో తులసి కుమారి పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం అందుతోంది. ఈమధ్య కాలంలో జాన్వీ కపూర్ అందం రెట్టింపు, అంతకు మించి అయిందా అన్నట్లుగా అందంగా ఉందని అభిమానులు మాట్లాడుకుంటున్నారు. గత చిత్రం పరమ్ సుందరిలో జాన్వీ కపూర్ ఎంత అందంగా కనిపించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమాలో అంతకు మించి అన్నట్లుగా అందంగా కనిపించబోతుంది అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు ముఖ్యంగా పోస్టర్స్ చూసిన వారు, టీజర్, ట్రైలర్‌ను నచ్చిన వారు అంటున్నారు. జాన్వీ కపూర్ ఈ సినిమాలో ఒక పాటలో అల్ట్రా మోడ్రన్‌గా కనిపించడంతో పాటు, చాలా అందంగా కనిపించింది. అయితే ఆ పాటలో ఆమె డాన్స్‌కి కాస్త విమర్శలు ఎదురైన విషయం తెల్సిందే. ఈ సినిమాలో సన్యా మల్హోత్ర సైతం నటించింది. ఆమెను మించి జాన్వీ కపూర్‌కి ఈ సినిమాలో ప్రాధాన్యత ఉంటుందని తెలుస్తోంది.పరమ్ సుందరి సినిమాపై చాలా ఆశలు పెట్టుకుని ప్రేక్షకుల ముందుకు వచ్చిన జాన్వీ కపూర్‌కి చాలా తీవ్ర నిరాశే మిగిలింది. ఆ సినిమాతో పోల్చితే ఈ సినిమాలో అందాల ఆరబోత విషయంలో మరింత అడ్వాన్స్‌గా జాన్వీ కపూర్ ఉంటుందని అంటున్నారు. కనుక ఈ సినిమా హిట్ అయితే జాన్వీ బాలీవుడ్‌లో తన హిట్ ఖాతా తెరిచినట్లు అవుతుంది. రేపు విడుదల కాబోతున్న ఈ సినిమా ఫలితం కోసం బాలీవుడ్ ప్రేక్షకులు మాత్రమే కాకుండా తెలుగు ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే తెలుగులో ప్రస్తుతం జాన్వీ కపూర్ పెద్ది సినిమాలో రామ్ చరణ్ కి జోడీగా నటిస్తోంది. బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న పెద్ది సినిమా కోసం జాన్వీ కపూర్ విభిన్నమైన లుక్ లో కనిపించబోతుంది. వచ్చే ఏడాదిలో రాబోతున్న పెద్ది సినిమాతో టాలీవుడ్‌లో జాన్వీ మరో విజయాన్ని అందుకుంటుందా అనేది చూడాలి.

# 12 ఏళ్ల బంధానికి స్వస్తి.. స్టార్ జంటకు విడాకులు మంజూరు!



వీరు ఇండస్ట్రీలో స్టార్ కపుల్..ముఖ్యంగా కోలీవుడ్లో ఫేమస్ సెలబ్రిటీ జంట.. కానీ అలాంటిది సడన్ గా ఎవరూ ఊహించని నిర్ణయం తీసుకున్నారు. తమ 12 ఏళ్ల వైవాహిక బంధానికి స్వస్తి పలికారు. మరి ఇంతకీ ఆ జంట ఎవరో ఇప్పటికే మీకు అర్థమైపోయి ఉంటుంది.. వాళ్లే ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ నటుడు అయినటువంటి జీవి ప్రకాష్ కుమార్.. అలాగే ఆయన భార్య సైంధవి.. ఈ జంటకు తాజాగా చెన్నై ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసింది. ఈ విషయం అభిమానులను పూర్తిస్థాయిలోగ్రాఖ్యంతికి గురి చేస్తోందని చెప్పవచ్చు. సాధారణంగా చాలామంది సెలబ్రిటీలు ప్రేమించుకునే పెళ్లి చేసుకుంటారు. కానీ చాలామంది ఆ ప్రేమను చివరి వరకు కంటిన్యూ చేయలేరు. కొంతమంది ఎంతో గాఢంగా ప్రేమించుకున్నప్పటికీ చిన్నచిన్న మనస్పర్థలకే వారి బంధాన్ని తెంచేసుకుంటారు. ఇదిలా ఉంటే స్కూల్ డేస్ లోనే ప్రేమలో పడ్డ సైంధవి, జీవి ప్రకాష్ కుమార్ లు పెద్దలను ఒప్పించి , 2013లో పెళ్లి చేసుకున్నారు.. అలా 2020లో వీరికి అన్వి అనే ఓ పాప పుట్టింది.ఇక దశాబ్దానికి పైగా కలిసి ఉన్న ఈ జంట సడన్ గా విడిపోవాలి అని నిర్ణయం తీసుకున్నారు. వీరిద్దరూ విడాకులు తీసుకుంటున్నట్టు ప్రకటించడంతో చాలామంది ఆశ్చర్యపోయారు. ఇదేంటి ఎంతో అన్యోన్యంగా ఉన్న ఈ జంట 12 సంవత్సరాలు కలిసి ఉండి, విడాకులు తీసుకోవడం ఏంటి అని షాక్ అయిపోయారు. కానీ విడాకులు నిజమే అని తేల్చేయడంతో అభిమానులు కాస్త బాధపడ్డారు.ఇక ఈ జంట వేం 13,2024లో విడాకులు తీసుకోబోతున్నట్టు ప్రకటించారు. తాజాగా వీరికి చెన్నై ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసింది. కోర్టులో కూతురు గురించి అడగగా.. కూతుర్ని తానే పెంచుకుంటానని సైంధవి చెప్పింది. ఈ జంట విడాకులు తీసుకున్నప్పటికి కూతురికి సంబంధించిన ప్రతి ఒక్క విషయంలో పేరెంట్స్ గా తమ బాధ్యతలు కొనసాగిస్తామని తెలియజేశారు.. ఈ జంట 2024 లో విడిపోతున్నట్టు ప్రకటించినప్పటికీ ఆ తర్వాత 2025లో ఇద్దరు కలిసి ఓ మ్యూజిక్ కచేరిలో పాల్గొని అందర్నీ ఆశ్చర్యపరిచారు. ఎందుకంటే విడిపోవాలని ఆలోచించుకున్నప్పటికీ వారి మధ్య ఎలాంటి గొడవలు లేవని, పరస్పర అంగీకారంతోనే విడిపోతున్నట్టు ఈ ఒక్క సంఘటనతో బయటపెట్టారు.అయితే జీవి ప్రకాష్ కుమార్ సైంధవి ల విడాకులకు కారణం ఓ ప్రముఖ హీరోయిన్ అన్నట్టు వార్తలు వినిపించాయి. కానీ ఈ వార్తలు రూమర్లు అని, ఆ హీరోయిన్ తో పాటు జీవి ప్రకాష్ కూడా కొట్టి పారేశారు. జీవి ప్రకాష్ ఓవైపు మ్యూజిక్ డైరెక్టర్ గా కొనసాగుతూనే మరోవైపు నటుడిగా కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ప్రస్తుతం ఆయన పలు తమిళ సినిమాలకు మ్యూజిక్ డైరెక్టర్ గా పని చేస్తూనే రెండు మూడు సినిమాల్లో హీరోగా కూడా చేస్తున్నారు.






# జన నాయగన్ బయటకొస్తుందా..?

: దళపతి విజయ్ పొలిటికల్ కెరీర్ మొదట్లోనే పెద్ద షాక్ తగిలింది. టీ.వీ.కె పార్టీ సరూర్ మీటింగ్ లో జరిగిన తొక్కిసలాటలో 40 మంది ప్రాణాలు కోల్పోయారు. సంఘటన జరిగిన 3 రోజుల తర్వాత దళపతి విజయ్ ఒక వీడియో రిలీజ్ చేశారు. ఐతే అందులో స్టాలిన్ ప్రభుత్వం గురించి చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఇన్సిడెంట్ జరిగిన దాని కన్నా విజయ్ వీడియో రిలీజ్ చేసిన తర్వాత ఇంకాస్త ఎక్కువ డ్యామేజ్ అయ్యింది. విజయ్ చివరి సినిమా జన నాయగన్..  విజయ్ డైరెక్ట్ గా స్టాలిన్ ప్రభుత్వాన్ని ఛాలెంజ్ చేస్తూ మాట్లాడాడు. ఐతే దళపతి విజయ్ చివరి సినిమా జన నాయగన్ రిలీజ్ అవ్వాల్సి ఉంది. జనవరి 9న సినిమా రిలీజ్ ఉంది. కచ్చితంగా ఈ ఘటన తాలూకా ఇంపాక్ట్ సినిమా మీద ఉంటుంది. అంతేకాదు ప్రభుత్వాన్ని టార్గెట్ చేశాడు కాబట్టి విజయ్ సినిమా మీద ప్రభుత్వం తమ రాజకీయాన్ని చూపించే ఛాన్స్ ఉంటుంది. అంతకుముందు కూడా విజయ్ సినిమాల రిలీజ్ టైం లో తమిళనాడు ప్రభుత్వం ఇబ్బందులు పెట్టేది. జయలలిత టైం నుంచి అది కొనసాగుతుంది. ఐతే స్టాలిన్ ప్రభుత్వం ఏర్పడ్డాక డైరెక్ట్ గా ఎప్పుడు విజయ్ సినిమాలను ఆపలేదు. ఐతే విజయ్ పార్టీ పెట్టిన దగ్గర నుంచి స్టాలిన్ ప్రభుత్వం నుంచి వ్యతిరేకత వస్తుంది. తప్పకుండా విజయ్ జన నాయగన్ మీద రివర్స్ ఎటాక్ చేసే ఛాన్స్ ఉంటుంది.ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ.. అంతేకాదు ఆ సినిమాలో విజయ్ రాజకీయాల గురించి, ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ కొన్ని డైలాగ్స్ కూడా ఉన్నాయని టాక్. అసలే విజయ్ మీటింగ్ తో జరిగిన తొక్కిసలాట వల్ల ఇబ్బందులు ఫేస్ చేస్తున్నాడు. మళ్లీ సినిమాలో డైలాగ్స్ తో అధికార పార్టీని టార్గెట్ చేస్తే మరింత రిస్క్ లో పడే అవకాశం ఉంటుంది. దళపతి విజయ్ జన నాయగన్ సినిమాను హెచ్. వినోద్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ సినిమాలో పూజా హెగ్దే, మమితా బైజు నటిస్తున్నారు. బాలకృష్ణ భగవంత్ కేసరి సినిమాకు రీమేక్ గా జన నాయగన్ వస్తుందని తెలుస్తుంది. ఐతే మూల కథ తీసుకుని స్క్రీన్ ప్లే మొత్తం మార్చేస్తున్నారని టాక్. సినీ హీరోలు రాజకీయాల్లో రాణించడం కామనే.. తమిళనాడులో విజయ్ కి హ్యూజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఐతే ఆయన పార్టీ మీటింగ్ లో జరిగిన తొక్కిసలాట వల్ల 40 మంది ప్రాణాలు బలయ్యాయి. ఐతే ఈ ఘటన పట్ల విజయ్ రెస్పాండ్ అయిన విధానం కూడా కొంతమందికి నచ్చలేదు. విజయ్ వీడియో బైట్ లో ఎలా



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**